
## నయనానందకరంగా నృసింహా స్వామి వారి జయంతోత్సవాలు



12లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 11, మే 2025 16 పేజీలు






# అందాల భామలకు ఆతిథ్యం

- ఆతిథ్యం ఇవ్వనున్న యాదాద్రి భువనగిరి జిల్లా
- సకల సౌకర్యాల ఏర్పాట్లల్లో అధికార యంత్రాంగం
- పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు
- పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్న బృందాలు
- ఈ నెల 15న పోచంపల్లి, యాదగిరిగుట్టకు
- ప్రపంచ సుందరీమణులు
- సమీక్షా సమావేశంలో అధికారుకలు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



2లో..

ప్రభాతవార్త -భువనగిరి

ప్రపంచ సుందరీమణులైన అందాల బామలకు అతిధ్యమిచ్చేందుకు సకల సౌకర్యాలతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అధికార యంత్రాంగం సన్నద్ధమౌతుంది. ఇక్కడి ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించేందుకు అవసరమన ఏర్పాట్లను ర్రాష పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. 72వ ప్రపంచ సుందరీమణుల-2025 పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిసున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే తరహాలో అన్ని అంగులతో ఏర్పాట్లను అధికారులు తీర్చిదిద్దుతున్నారు. ఈ పోటీలకు 140 దేశాల నుంచి 3వేల మంది అందాల బామలు, విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

- పట్టణ సమస్యలపై ఎమ్మెల్యే పవర్ పాయింట్ ప్రజంటేషన్
- టియుఎఫ్ఐడిసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- అభివృద్ధి పనుల పారదర్శక నిర్వహణకు అందరూ సహకరించాలి

మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త



2లో..

# యుద్ధనీతిని పాటిస్తూ దాడులు

- వీరోచిత పోరాటం చేస్తున్న భారత్
- పౌరులపై దాడి పాకిస్తాన్ కు తగదు
- నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు నెల జీతం విరాళం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జరిపిన దాడుల అనంతరం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో భారత దేశము పాకిస్తాన్తో వీరోచిత పోరాటం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారము నల్లగొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



2లో..

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

13లో...



## లిఫ్టు ఇరిగేషన్ పనులను వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ త్రిపాఠి

మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త

16లో...



## డిఎంహెచ్ఓ ను టర్మినేట్ చేయాలి

జిల్లాలో కొనసాగుతున్న మెడికల్ మాఫియాను నిర్మూలించాలి

16లో...



# అందాల భామలకు ఆతిథ్యం

ప్రభాతవార్త -భువనగిరి

ప్రపంచ సుందరీమణులైన అందాల భామలకు అతిథ్యమిచ్చేందుకు సకల సౌకర్యాలతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అధికార యంత్రాంగం సన్నద్ధమౌతుంది. ఇక్కడి ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించేందుకు అవసరమన ఏర్పాట్లను రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. 72వ ప్రపంచ సుందరీమణుల-2025 పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే తరహాలో అన్ని అంగులతో ఏర్పాట్లను అధికారులు తీర్చిదిద్దుతున్నారు. ఈ పోటీలకు 140 దేశాల నుంచి 3వేల మంది అందాల భామలు, విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారు. పర్యాటక ఫ్యాషన్ ప్రపంచానికి ప్రతీకగా నిలిచే ఐరోపా దేశాల ప్రతినిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భూదాన్‌పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను ధరింపజేసి తద్వారా ఇక్కడి వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 15న అందాల బామలు భూదాన్‌పోచంపల్లిలో పర్యటించనున్న సుందరీమణుల బృందం చేనేత టై అండ్ ఇక్కత్ చీరలు ధరించి ర్యాంప్ వాక్ చేసేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. అందాల బామల పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతరావు, దేవాదాయ శాఖ సంచాలకులు, యాదగిరిగుట్ట కార్యనిర్వాహణ అధికారి వెంకట్‌రావులు కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీన జిల్లాలో ప్రపంచ సుందరీ మణులు పర్యటింస్తున్నందున సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై శనివారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రపంచ సుందరీమణులు పర్యాటక ప్రాంతాల సందర్శన, ఏర్పాట్లను దగ్గర ఉండి పూర్తి చేస్తున్నారు. తెలంగాణలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగి ఆధ్యాత్మికతను సంతరించుకున్న యాదగిరిగుట్టను, ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో వారి గుర్తింపు పొందిన భూదాన్‌పోచంపల్లిలో ప్రపంచ సుందరీమణులు పర్యటించనుండటంతో సంబంధిత అధికారులు భారీ బందోబస్తు నడుమ అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. యాదగిరిగుట్టను ప్రత్యేక ఆకర్శనీయమైన ఆర్చీలు, స్వాగత తోరణాలతో ఆయా మార్గాలను అందంగా తీర్చిదిద్దడంతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరణ ఏర్పాట్లు చేశారు. చేనేత వస్త్ర సాంప్రదాయానికి వేదికగా నిలిచిన పోచంపల్లి సాంస్కృతికి, సంప్రదాయాలకు ఏమాత్రం లోటు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా మిస్ వరల్డ్ పర్యటించే ప్రాంతాలను పరిశుభ్రంగా చేస్తున్నారు. యాదగిరిగుట్టలో ఎగ్జిట్, ఎంట్రన్స్ వాటిపై ప్రదాన దృష్టి పెట్టి ఎక్కడా లోటుపాట్లు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందాల బామల పర్యటన పూర్తిగా సిసి కెమరాల పర్యవేక్షణలో కొనసాగేలా అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ పర్యటనలో గుర్తింపు పొందిన ప్రాంతాల్లో హోర్డింగ్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా జిల్లా కలెక్టర్ హన్మంతరావు, రాష్ట్ర దేవాదాయ శాఖ సంచాలకులు, గుట్ట కార్యనిర్వాహణ అధికారి వెంకట్‌రావు, జాయింట్ కలెక్టర్ జి.వీరారెడ్డి, డిసిపి అక్షాంశ్ యాదవ్ తదితర కీలక విభాగాల అధికారుల సారధ్యంలో ఏర్పాట్లు వేగవంతంగా సాగుతున్నాయి.

భూదాన్‌పోచంపల్లిలో..

టూరిజం ప్రాంగణంలో ఏర్పాట్లు చేసిన ఎడ్ల బండిని తిలకిస్తారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన మన బతుకమ్మలను తిలకిస్తారు. ఇక్కడే కొందరు మహిళలు బతుమక్మను పేర్చుతూ పాటలు పాడుతారు. అక్కడి నుంచి హంపి థియేటర్‌కు చేరుకుంటారు. వెస్టర్న్ ఇక్కత్ వస్త్రాలతో మోడల్స్ నిర్వహించే కార్యక్రమాలను తిలకిస్తారు. రాష్ట్ర టూరిజం శాఖ రూపొందించిన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, పోచంపల్లి ఇక్కత్ ప్రాముఖ్యతను ఏవీ ప్రదర్శనను సైతం తిలకిస్తారు. టూరిజం ప్రాంగణం ఇరువైపులా పల్లె వాతావరణం ప్రతిభింబించే గుడిసెల సెట్ల ఏర్పాట్లను పరిశీలిస్తారు. రెండో ప్రధాన ద్వారం వద్ద పూలతో ప్రత్యేకంగా ఏర్పట్లు చేసిన ప్రాప్స్ అలంకరణను తిలకిస్తారు. అనంతరం సుందరీమణులు అక్కడి నుంచి తిరిగి బస్సులో హైద్రాబాద్‌కు వెళ్లనున్నారు.

యాదగిరిగుట్టలో..

ప్రపంచ సుందరీమణులు ఈ నెల 15వ తేదీన సాయంత్రం 4 గంటలకు యాదగిరిగుట్ట క్షేత్రానికి రానున్నారు. హైద్రాబాద్ నుంచి 10 మంది సుందరీమణుల బృందం ప్రత్యేక వాహనాల్లో కొండపైన గల అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ కలెక్టర్, ఆలయ ఇఓ వారికి స్వాగతం పలుకుతారు. అతిథి గృహం నుంచి బ్యాటరీ వాహనాల్లో తూర్పు మాఢ వీధుల్లో ఉన్న అఖండ దీపారాధన చెంతకు చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి భజన, కోలాట బృందాలు వారి ముందు నడుస్తాయి. కూచిపూడి, భరత నాట్యం కళాకారులు స్వాగతం నడుమ వారు తూర్పు ద్వారం నుంచి తిరువీధుల్లోకి వెళ్తారు. అక్కడ ఆలయ అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలుకుతారు. త్రితల ద్వారం నుంచి ఆలయంలోకి వెళ్లి మొదటగా ఆంజనేయస్వామిని, అక్కడే ఉన్న గండబేరుడ నరసింహాస్వామిని దర్శించుకుంటారు. అక్కడి నుంచి స్వర్ణ ధ్వజస్తంభానికి మొక్కి గర్భాలయంలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. గర్భాలయం నుంచి పక్కనే ఉన్న అండాళ్ అమ్మవారిని దర్శించుకుని ముఖ మండపంలోకి వస్తారు. ముఖ మండపంలోనే సుందరీమణులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేస్తారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ది పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితోకలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మిని రవీంద్రభారతిలో నియోజకవర్గ పరిధి సమస్యలు, వాటి పరిష్కార ప్రయోజనాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రధానంగా రోడ్ల వెడల్పు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్ల వద్ద అండర్ పాస్‌ల నిర్మాణం, అధునాతన ట్రిట్మెంట్ ప్లాంట్‌తో కూడినడంపింగ్ యార్డ్ నిర్మాణం సహా ప్రైవేటర్ ట్రిడ్జి కింద గ్రీనరి పెంపకం తదితర అభివృద్ది పనులకు ప్రతిపాదనలపైచర్చించారు. అదే విధంగా మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని ఎమ్మెల్యేబిఎల్ఆర్ కలెక్టర్‌ని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటి పరిధిలోచేపట్టిన టియుఎఫ్ఐడిసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షాదీఖాన పనులు మొదలు పెట్టాలని, ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోనందున పక్కనే ఉన్న స్థలాన్ని సేకరించేందుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. తడకమళ్ల జంక్షన్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం జరగకుండా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సరి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ప్రతిపాదిస్తే రోడ్లు భవనాలశాఖ ద్వారా సరి చేయడం జరుగుతుందన్నారు. డంపింగ్‌యార్డ్ పట్టణానికి దూరంగా స్థలాన్ని గుర్తించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో నలుగురు శానిటేషన్ కార్మికులను ఇండోర్ పంపనున్నట్లు తెలిపారు. మున్సిపల్‌కార్మికులు తాగునీరు, పారిశుద్ద్యంతో పాటు అన్ని రకాల విధులు నిర్వర్తించాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచేవిషయమై లేఖ రావాలని అన్నారు. పట్టణంలో బ్లాక్ స్పాట్లను రోడ్ల భద్రత కింద సరిచేసేందుకు ప్రతిపాదనాలను పంపించాలని కోరారు. కోర్టు కేసులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రెఫర్ చేయాలని చెప్పారు. అర్అండ్‌బి ద్వారా పరిష్కరించేందుకుచర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్,తహశీల్దార్ సంతోష్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ నీతిని పాటిస్తూ దాడులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జరిపిన దాడుల అనంతరం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో భారత దేశము పాకిస్తాన్తో విరోచిత పోరాటం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారము నల్లగొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ యుద్ధ నీతిని పాటిస్తూ దాడులు చేస్తుందని పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఉన్న ప్రాంతాలను గుర్తించిన మీదట కేవలం ఉగ్రవాదుల స్థావరాలపైనే దాడులు చేస్తూ భారత్ యుద్ధ నీతిని పాటిస్తున్నామని రుజువు చేసిందన్నారు. ఎక్కడ కూడా భారత్ సైన్యం పాకిస్తాన్ పౌరుల జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్ మాత్రం భారతదేశం పౌరులపై దాడులు చేస్తుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనిస్తున్నారన్నారు. పాకిస్తాన్ యుద్ధ నీతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. మొదటి నుంచి కూడా భారత్ ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందేనని ఈ క్రమంలోనే జరిగిన సంఘటనల నేపథ్యంలో ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులకు తెరలేపిన విషయాన్ని సుఖేందర్ రెడ్డి గుర్తు చేశారు. పాకిస్తాన్ యుద్ధ నీతిని తప్పుతుందన్నారు. ప్రపంచ దేశాలు కూడా జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ భారత దేశ పౌరులపై దాడులు చేయటాన్ని ఖండించారు. పిఓకే స్వాధీనం చేసుకుంటే ఈ విధమైన సంఘటనలు చోటు చేసుకోవని అన్నారు. భారత పౌరులంతా జరుగుతున్న పరిణామాలను గమనించి దేశానికి మద్దతు గా నిలబడాలని అన్నారు. భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీర జవాన్ మురళి నాయక మృతి ఎంతో బాధాకరమని పేర్కొంటూ నివాళులర్పించారు. దేశ రక్షణ కోసం భారత సైనికులు చేస్తున్న పోరాటం ఎనలేనిది అన్నారు. భారత పౌరులంతా ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే భారత సైనికులు చేస్తున్న సేవలే ఇందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు తన నెల జీతం నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు విరాళంగా అందజేస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. శాసన మండల సభ్యులంతా నెల జీతం నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు విరాళంగా అందజేయాలని సుఖేందర్ రెడ్డి కోరారు.

## పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

### సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు

-- జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్ తెలిపారు. శనివారం జిల్లాలోని మిడ్ మ్యానేర్ డ్యామ్ లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్



తో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫార్వార్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

## శనిగరం గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి

### -- 33 కెవి లైన్ వేయడం ఆపి వేయాలి

### -- గ్రామస్తుల డిమాండ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ప్రస్తుతం 11 కెవి లైన్ ఉంది. ఇప్పుడు 33 కెవి లైన్ వేయడానికి పనులు ప్రారంభించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతూ గ్రామంలో 33 కెవి లైన్ వేయడాన్ని ఆపివేయాలని, గ్రామ చివరి నుండి వేయాలని కోరుతూ కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. గతంలో 11 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్ కు



గురైన వారు, అవయవాలను కోల్పోయిన వారు ఉన్నారని, 33 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్‌తో ప్రమాదం మరింత పెరుగుతుందని భయపడుతున్నామని, గ్రామ ప్రజల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. గ్రామ చివరి నుండి 33 కెవి లైన్ వేయించడం ద్వారా గ్రామ ప్రజల భద్రతను కాపాడవచ్చని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు తగు ఆదేశాలు జారీ చేసి, గ్రామ ప్రజల భద్రతను నిర్ధారించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీసుల దాడి హేయమైన చర్య అని ఆరోపిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం మూల స్తంభం లాంటిదని, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఏపి పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం జిల్లా నాయకులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, చిరుకమారి సత్యరాజ్, శ్రీనివాస్, చందు, రమేష్, శ్రీధర్, రాజలింగం, ఎం. కిరణ్, సాగర్, అజీమ్, సాయిలు, ఫహీం, రాజు, రజనీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన అమలకోవల పూజలు తోక ముడిచిన పాకిస్తాన్....



*. నార్కట్పల్లి ప్రభాతవార్త మే 10*

భారత్ జవాన్లకు సంపూర్ణ శక్తిని ప్రసాదించి పాకిస్తాన్ పై విజయం సాధించాలని కోరుతూ హైదరాబాద్ విజయ విజయవాడ జాతీయ రహదారిపై గల అమ్మల కోల దేవాలయంలో శుక్రవారం దేవాలయంలో కొలుదిరిన ముగ్గురమ్మలకు షాస్త్రోక్తంగా పూజలునిర్వహించాం అమ్మవారి కర్ణతో పాకిస్తాన్ తోక ముడిచి కాల్పులు నిర్మించడంతో భారత్ విజయం సాధించింది ఈ నేపథ్యంలో దేవాలయంలో శనివారం రాత్రి ఘనంగా విజయోత్సవ నిర్వహించారు జై భారత్ జై భారత్ అంటూ నినాదాలు చేశారు శక్తి స్వరూపిణి అయిన అమ్మ భారత ప్రజలను కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుతూ పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ దేవరశెట్టి నారాయఆలయ ప్రధాన అర్చకులు శ సత్య చక్ర శర్మ పూజారి మురళీధర్ శర్మ ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు దేవాలయంలో విజయాన్ని కాంక్షి స్తూ మిఠాయిలు పంపిణీ చేశారు

## అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లిన కారు తప్పిన పెను ప్రమాదం

*దేవరకొండ, మే 10, ప్రభాతవార్త:*

నేటి తరం యువత కు డ్రైవింగ్ పై అవగాహన ఉండదు ఉన్న నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ ఆ జాగ్రత్తగా నడిపి సమస్యలు సృష్టిస్తున్నారు. ఇలాంటి వారికి చట్టపరంగా ఎలాంటి శిక్షలు పడకపోవడంతో మరింతగా రెచ్చిపోతూ రాష్ డ్రైవింగ్ తో రోడ్లపైకి వస్తున్నారు అమాయకులను బలి తీసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు దేవరకొండ పట్టణంలో ఎన్నో జరిగిన వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పలువురు చర్చించుకోవడం గమనార్హం. హైదరాబాద్ కు చెందిన ప్రసాద్, కార్తీక్ అనే ఇద్దరు యువకులు టీఎస్ 07 హెచ్ ఎల్ 2888 కారులో వెల్దండ వద్ద ఉన్న గుండాల గ్రామానికి వివాహ వేడుకకు వెళ్లడానికి దేవరకొండ మీదుగా వెళ్తూ ఆ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడంతో అదుపుతప్పి కారు డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటన పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల వద్ద శనివారం ఉదయం 11 గంటలకు చోటు చేసుకుంది. ప్రజలంతా రద్దీగా ఉన్న చోటు కావడంతో భయాందోళనకు గురై ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. అదే స్పీడులో కారు చిరువ్యాపారులు, పాదాచారులు , వాహనాలపైకి దూసుకు వెళ్లినట్లయితే పరిస్థితి ఏంటి అని అక్కడ ఉన్న ప్రజలు భయం భయంగా చర్చించుకున్నారు. కారును డ్రైవింగ్ చేసిన ప్రసాద్ అనే యువకుని అక్కడ ఉన్న కొంతమంది ఏమి చదువుతున్నావని అడుగగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తయినట్లు అతడే తెలపడంతో మైనర్ డ్రైవింగ్ చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఏదైనా ప్రాణాపాయం జరిగితే పరిస్థితి ఏంటని అక్కడ గుమ్మిగూడిన పలువురు చర్చించుకున్నారు. లైసెన్సు లేకుండా ఎంతో మంది యువకులు రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలను సృష్టిస్తున్న పాటించుకునే నాధుడే కరువయ్యాడని, ఈ వ్యవస్థను మార్చేది ఎవరని ఇలా ఎన్ని జరుగుతాయో అని అక్కడ ప్రజలు గుసగుసలాడారు. ఈ సంఘటన జరిగిన సమయంలో ఒక్కసారిగా భయాందోళనకు గురైన ప్రజలు వెంటనే కారు వద్దకు పరుగులు తీశారు. అందులో ఉన్న ఆ ఇద్దరు యువకులను బయటికి తీసి జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న కారును అక్కడి నుండి తీయడానికి ప్రయత్నించారు. డివైడర్ పై ఇరుక్కుపోయిన కారును అక్కడనే వదిలి ఓ పోలీస్ బైక్ పై డ్రైవింగ్ చేసిన ప్రసాద్ అనే యువకుడు స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. ఏది ఏమైనా పట్టణంలో పెద్ద ప్రమాదం తప్పిందని పలువురు చర్చించుకున్నారు. సరైన శిక్షలు పడకపోవడంతోనే ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో 30 నిమిషాల పాటు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

### 12న భారత సైనికులకు మద్దతుగా మృత్యుంజయ జపం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

భారత సైనికులకు మద్దతుగా వారి క్షేమం కొరకు ఈనెల 12న సోమవారం జమ్మికుంట పట్టణంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి)శివాలయంలో ఉదయం 9 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి వారు, భక్తుల ఆధ్వర్యంలో 108 లీటర్ల పాలతో, 108 కొబ్బరికాయలతో విశేష అభిషేకం, కోటి జపము, మహా మృత్యుంజయ జపము ప్రారంభం అవుతుందని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై

## పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 10*

గత కొన్ని రోజులుగా పట్టణంలోని నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు ప్రతి రోజు ఒక్కపూట అన్నదానం చేస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు ద్వారా శనివారం తమ పెళ్లి రోజు సందర్భంగా 100 మందికి అన్నదానం చేశారు మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అండాలు దంపతులు. ఈ మహా పుణ్యకార్యానికి తన వంతు సహాయంగా 25 క్వింటాళ్ళ బియ్యం దానం చేసే అదృష్టం కలిగినందుకు చాలా సంతోషిస్తున్నాను అని ఆయన తెలిపారు. ఇలాగే దాతలు ముందుకు రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి ముఖ్య నేతలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్ దరఖాస్తు గడువు పెంపు

*నార్కట్పల్లి ప్రబాతవార్త మే 10*

ఐసెట్ 2025 దరఖాస్తు గడువు 15 మే నుండి 25 మే వరకు పొడిగించినట్లు ఐసెట్ 2025 ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు గడువును 15 మే 2025 వరకు పొడిగించినట్లు కన్వీనర్ ఆచార్య అలువాల రవి ప్రకటించారు. ఇప్పటివరకు 62642 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

*డిండి, మే 10, ప్రభాతవార్త*



విజయవాడలోని సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ శనివారం డిండి మండల కేంద్రంలోని రాజీవ్గాంధీ చౌరస్తా వద్ద మండల పత్రిక విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కార్డెన్ సెర్చ్ పేరుతో ఎడిటర్ ఇంటిలో పోలీసులు సోదాలు చేయడం పనికిమాలిన చర్య అని వారు పేర్కొన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజా సమస్యలను వెలికితీయకుండా ఎడిటర్లు, జర్నలిస్టులను నియంత్రించాలనుకోవడం అవివేకమని, పత్రికా స్వేచ్ఛను అడ్డుకున్న ప్రతి రాజకీయ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కటికర్ల లింగమయ్య, దర్శనం విష్ణు, మహమ్మద్ ఖయ్యూం, అవుట మల్లేష్, బల్మూరి ఆంజనేయులు, గుద్దేటి సాయి, ఐలేష్ చారి, ఎంఏ ఖాదర్, జహంగీర్, మూడావత్ పర్వతాలు బల్మూరి సైదులు తదితరులు ఉన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన మంద ప్రభాకర్

*కట్టంగూర్, మే 10, ప్రభాతవార్త*

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో కట్టంగూరు మండలంలో ఇటీవల జరిగిన కల్మెరకు చెందిన కత్తుల నరసింహ కుమారుడి వివాహము ఇటీవల జరిగింది. కాగా నూతన దంపతులను తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్, పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి దయాకర్, జోనల్ కోఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్, జిల్లా జనరల్ సెక్రెటరీ మేడి వాసు తదితరులు నూతన దంపతులైన కత్తుల ప్రవీణ్

## నేరాలు-దారుణాలు

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్ మే 10 ప్రభాతవార్త :*



భువనగిరి, పగిడిపల్లి రైల్వే స్టేషన్ ల మధ్యగల 233/2830 సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు. సుమారు 40 సంవత్సరముల వయసు గల వ్యక్తి చామన చాయ రంగు కలిగి గుర్తుతెలియని రైలు బండిలో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు జారి కింద పడి మరణించి ఉంటాడని తెలిపారు. అతని ఆచూకీ తెలుపుటకు ఎడమ చేయి పైన ఫర్జానా అని టాటూతో పాటు కుడి చేయి పైన స్వరూప అక్క అని రాసి ఉందని,ఒంటిపైన కాఫీ నీలం కలర్ టీ షర్ట్, ఎర్ర రంగు ఫుల్ డ్రాయర్ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, శవమును భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసినవారు భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు మొబైల్. 9848222169 !! 8712568454 సంప్రదించాలన్నారు.

## కారు,బైక్ ఢీ,ఇద్దరికి తీవ్ర గాయాలు



*చింతపల్లి,10మే,ప్రభాతవార్త:*

హైద్రాబాద్-నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని వింజమూరు మూలమలుపువద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయాలపాలయ్యారు. వివరాల ప్రకారం మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన కంటెల శ్రీను, కంటెల భిక్షమయ్య చింతపల్లి మండల కేంద్రానికి పని నిమిత్తం బైక్పై వచ్చి తిరిగి వెళుతుండగా, మార్గమధ్యలో వింజమూరు మూలమలుపువద్ద మల్లేపల్లివైపు వెళుతున్న కారు ఎదురుగా ఢీ కొట్టడంతో ఇరువురు తీవ్రగాయాలపాలయ్యారు. వారిని చికిత్స నిమిత్తం మాల్ వెంకటేశ్వర నగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## కోమాలో ఉన్న దేవిదాస్ను పరామర్శించిన నేస్తం



*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 10*

అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ తండ్రి కి బ్రెయిన్ స్ట్రోక్ తో హైద్రాబాద్లోని ఏషియన్ అరోరా మెడికల్ రిహాబిలిటేషన్ సెంటర్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టి. జీ. లింగం గౌడ్, రాజశేఖర్, రాజ్యలక్ష్మి, నాగచారి, మాలావత్ నరేశ్, సోనీ నేస్తం సంస్థ కుటుంబ సభ్యులు పరామర్శించారు. నేస్తం సంస్థ కార్యక్రమాలను ఎంతగానో అభిమానించే పూర్ణకు ధైర్యం కలింపంచారు.

## ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు ప్రారంభం



చిలుకూరు మే 10 ప్రభాతవార్త

రామాపురం గ్రామంలో శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 20వ తిరు కళ్యాణ మహోత్సవ సందర్భంగా కేజీజీ క్రీడా సంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్విటేషన్ పోటీలను శనివారం మాజీ సర్పంచ్ మీసాల గంగ లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇనుగుర్తి వెంకట రమణాచారి పాయలి కోటేశ్వరరావు నిగిడాల వీరయ్య రాయబారపు వెంకటేశ్వర్లు ఎస్. కె హస్నా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో ర్యాలీ

నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో జరుగుతున్న కాల్పుల్లో వీరమరణం పొందిన భారత జవాన్ మురళి నాయక్ కు శనివారం మండల కేంద్రమైన నడిగూడెం లో ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో యువకులు నివాళులర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. దేశ ప్రజల రక్షణకు భారత జవాన్లు అందిస్తున్న సేవలు ఎనలేనిది అన్నారు. వీరమరణం పొందిన మురళి నాయక్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు. టెర్రరిజాన్ని నిర్మూలించడంలో భారత ప్రభుత్వము, సైన్యం ఎంతగానో పోరు సాగిస్తుందన్నారు.

## బావులను వినియోగంలోకి తీసుకురావాలి

నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం గ్రామంలో నిర్మించిన పురాతన మంచి నీటి బావులు శిథిలావస్థకు చేరుకొని నీటి సమస్య ఏర్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేపట్టకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న పురాతన బావి, హరిజన కాలనీలో కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న బావి, మాతంగి బొబ్రయ్య, నేలమర్రి రాములు ఇంటి వద్ద నిర్మించిన బావి, మూడు పురాతన మంచినీటి బావులకు, వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులు, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. జిల్లా అధికారు లు గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని ఆదేశిస్తున్నప్పటికీ మండల స్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడం సరైనది కాదంటున్నారు. వెంటనే బావులను వినియోగంలోకి తెచ్చి తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరుతున్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

మునగాల మే 10 ప్రభాతవార్త

మైనర్లకు వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులకు మునగాల సీఐ రామకృష్ణారెడ్డి కౌన్సిలింగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల సర్కిల్ పరిధిలోని మునగాల నడిగూడెం మోతే పోలీస్ స్టేషన్లలో గత వారం రోజుల నుంచి సూర్యాపేట జిల్లా ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తుల యొక్క మోటార్ సైకిళ్లను పోలీస్ స్టేషన్లో పట్టుకొని వారిని పిలిపించినట్లు తెలిపారు. మూడు మండలాలకు సంబంధించిన మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులు తల్లిదండ్రులు అందరినీ మైనర్ వాహన నడపడం ద్వారా కలిగే ప్రమాదాలపై మునగాల సిఐ ఆఫీస్ లో కౌన్సిలింగ్ తో వారిని చైతన్యపరిచినట్లు తెలిపారు. ఎవరైనా మైనర్ పిల్లలకి వాహనాలు ఇచ్చినట్లయితే వారి పైన కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకొని వారి వెహికల్స్ ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టా ప్రకారం నడుచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ కానిస్టేబుల్ శివ మైనర్ల తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల్లో బోధన పటిమను పద్ధతులను మెరుగుపరిచేందుకు గాను రెండో విడత శిక్షణ ఈ నెల 12 నుంచి 17 వరకు జిల్లా, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మొదటి విడత శిక్షణ ఈ నెల ఐదున ప్రారంభమై తొమ్మిదో తేదీన ముగిసింది. రెండో విడత 12వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారులు శిక్షణకు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. నూతన బోధనా పద్ధతులను అవలంబించడంతోపాటు విద్యార్థులు తేలికగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునేలా బోధన ఉండే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణలో తెలియపరచనున్నారు. ఇప్పటికే పలు రకాల బోధన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులు నైపుణ్యాలు సాధించుకునేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. బోధనా పటిమ మరింత మెరుగుపరిచేందుకు శిక్షణ తరగతులను జిల్లా మండల స్థాయిలో ఇస్తున్నారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ వచ్చి జిల్లా మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ అన్నదానం.

కోదాడ, మే 10, ప్రభాతవార్త:



పేదల ఆకలి తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న అన్నదానానికి దాతలు సహకరించడం అభినందనీయమని ట్రస్టు ఉపాధ్యక్షులు యాద సుధాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో శని త్రయోదశి సందర్భంగా చీదెళ్ల కృష్ణమూర్తి, వెంకట సుబ్బా రత్నమ్మ ల కుమారులు సాంబశివరావు, సురేష్, సతీష్ ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆదుకోవడంలో మానసిక సంతృప్తి ఉంటుందని, పేదల ఆకలి తీర్చేందుకు దాతలు చొరవ తీసుకొని ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చారు గండ్ల రాజశేఖర్, వందిరి సత్యనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి వెంకటనారాయణ, పత్తి నరేందర్, సాయి, కొత్తూరు శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, షైడిమర్రి సుధాకర్, స్వాతి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పివి రావు ఆశయాలను సాధించాలి.

కోదాడ, మే 10, ప్రభాతవార్త:



వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు 73వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సాలె రామారావు ఆధ్వర్యంలో పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల ఐక్యత,అభివృద్ధి కోసం పి వి రావు తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, రాష్ట్ర మహిళ నాయకురాలు సప్పిడి సావిత్రి, జిల్లా నాయకులు తుమ్మల రాంబాబు, పాలడుగు రాజు, పోతుల ఇందిర, సప్పిడి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



కోదాడ, మే 10, ప్రభాతవార్త:

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ గారు తెలిపారు. నెల్లూరుకు చెందిన డైకిన్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 24 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని, సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సిద్ధార్థ, కిషోర్ విద్య సాగర్ లు తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఏజాజ్, రమేష్, స్రవంతి మరియు అధ్యాపక మిత్రులను వారు అభినందించారు.




## విద్యార్థులను చేర్పించేందుకు ప్రచారం

నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:

ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మరోవైపు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు, లెక్చరర్లు ముందస్తు ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయులు బడిబాట నిర్వహిస్తూ ర్యాలీలు తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు కాలేజీల్లో చేర్పించాలని కోరుతున్నారు. విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో సైతం ప్రచారం నిర్వహించక తప్పడం లేదు. విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే పాఠశాలలు కాలేజీలు మనవడు సాగించగలుగుతాయి. లేని పక్షంలో అధ్యాపకులకు ఇబ్బందులు ఎదురుకాక తప్పదు. అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు లేకపోతే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం ఎలా అవుతుందని భావించిన అధికారులు ప్రచారాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ ప్రచారాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు. కాలేజీల్లో అమలు చేస్తున్న కోర్సులు సాధించిన ఫలితాలు తదితర అంశాలను విద్యార్థులకు తెలియజేస్తున్నారు. కరపత్రాలతో ప్రచారం చేస్తున్నారు.

## బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చాలి

నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:

బీసీలకు విద్యా ఉద్యోగం రాజకీయ ప్రాతినిధ్యంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం న్యాయ రాజ్యాంగపరంగా తీసుకునే చర్యలను ప్రారంభించాలని బీసీ సంఘాల నాయకులు కోరుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31బి ప్రకారం 9వ షెడ్యూల్ లో బీసీ రిజర్వేషన్ బిల్లును చేర్చేలా కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర క్యాబినెట్ కూడా తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని కలిసి బీసీ బిల్లు రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో అమలయ్యేలా చూడాలంటున్నారు. రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేరిస్తేనే చట్టబద్ధత లభిస్తుందని జరగబోయే ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోగలిగామని కేంద్ర ప్రభుత్వము ఆమోదముద్ర వేసేలా అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ త్వరగా పూర్తిచేసేలా అన్ని రాజకీయ పక్షాల నాయకులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలంటున్నారు. లేనిపక్షంలో చేసి సాధించుకున్న పోరాటానికి ఫలితం ఉండదు అంటున్నారు.

## డిగ్రీ పరీక్షలు జరిగేనా?

నడిగూడెం, మే 10, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్షల నిర్వహణలో జాప్యం జరుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలు పరీక్షల నిర్వహణ తేదీలను ప్రకటించి వాయిదా వేస్తూ వచ్చారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తేల్చి చెప్పటంతో పరీక్షల నిర్వహణ ముందుకు సాగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. 2, 4,6, సెమిస్టర్ వార్షిక పరీక్షలతో పాటు 1,3,5 లాగ్ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 14 నుంచి నిర్వహిస్తామని యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని లేని పక్షంలో సహాయ నిరాకరణ కొనసాగిస్తామని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం అంటుంది.

ప్రస్తుతము యూనివర్సిటీ పరిధిలో 64 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. 20,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పరీక్షలు వాయిదా పడుతుండడంతో డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పరీక్షలు జరిగితేనే డిగ్రీ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు బీఈడీ, లా సెట్, పీజీ తదితర ప్రవేశ పరీక్షలను రాసేందుకు సిద్ధమవుతారు. వాయిదా పడుతూ వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ మొదటి సంవత్సరం సంవత్సరంలో దోస్త్ ద్వారా అడ్మిషన్స్ తీసుకునేందుకు వెనకాడుతున్నారు. ప్రభుత్వము ఈ విషయంలో స్పందించి పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల డిమాండ్ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారికి వసంతోత్సవ సేవ

## నిత్య కళ్యాణ మహోత్సవ వేడుకలు

*భువనగిరి రూరల్ మే 10 ప్రభాతవార్త*

:తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శనివారం శ్రీ అష్టలక్ష్మి ్మ మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించారు. జరిగింది.అనంతరం శ్రీవారి వైభవోత్సవ మండపంలో జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామి వారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని



వేదమంత్రాలతో మంగళ ధ్వసుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు గోవింద నామాస్మరణాలతో ఆలయ పురవీధులు మారుమోగాయి.

## పత్రికా స్వేచ్ఛను కాల రాస్తే సహించేది లేదు

*ఆత్మకూరు(ఎం) మే 10 ప్రభాతవార్త:*



పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లే చర్యలకు పాల్పడితే జర్నలిస్ట్ కుటుంబం సహించదని సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షానూర్ బాబా హెచ్చరించారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని టీజేయు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ షానూర్ బాబా, టీజేయు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై కక్ష సాధింపుగా పోలీసులతో దాడి చేయించిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని, రాజకీయ కక్షలకు పత్రికలను భాగస్వాములను చేయడం తగదన్నారు. మరో మారు ఇలాంటి ఘటనలకు పాల్పడితే జర్నలిస్ట్ సంఘాలుగా ఉద్యమాలకు తెరతీస్తామని... పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోరారు. అదేవిధంగా పాత్రికేయుల రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు టీజేయు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, టీజేయు మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్, టీజేయు మండల కార్యదర్శి పొనగాని సతీష్ గౌడ్, టీజేయు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేశం, టీజేయు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్, టీజేయు జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజారోహణం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా మొదటిరోజు యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యులు సూర్యకిరణాల ద్వారా అగ్నిని ప్రజ్వలింప చేసి యాగశాలలో యజ్ఞకుండంలో అగ్నిని ప్రతిష్టించి మూలమంత్ర హోమాలు నిర్వహించారు. తదనంతరం ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణం నిర్వహించి గరుడ ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. సాయంత్రం యాగశాలలో హోమాలు నిర్వహించి దేవతాహ్వానం జరిపించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి తూడి దేవేందర్ రెడ్డి ఝాన్సీ లక్ష్మీ ్మ దంపతులు, బజ్జూరి కృష్ణయ్య రమేష్ మాధవరావు, మంజుల, అరుణ, ఉమారాణి వికాస



తరంగిణి ఆండాళ్ గోష్టి భక్త బృందం పాల్గొన్నారు.నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భారతదేశ సైనికులకు మద్దతుగా విజయసాధన కొరకు శ్రీ సుదర్శన నారసింహ యాగంనిర్వహిస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు. భారతదేశ ప్రేమికులు ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిజిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్

*సూర్యాపేట టౌన్, మే 10 ప్రభాతవార్త:*

గౌడ ప్రొఫెషనల్ ఆఫీషియల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు గా, నాతి సవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చీకూరి కృష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్, నామాల గురుమూర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యరగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, భూపతి నారాయణ గౌడ్, దోరెపల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మారగాని వెంకన్న గౌడ్, మారగాని శంకర్ గౌడ్, మల్లం రమేష్ గౌడ్, లను గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ ఎస్




స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. ఈసీ సభ్యులు గా బూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజుల గౌడ్, గుణగంటి సురేందర్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యమ గాని సూర్యం గౌడ్,లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గోపా బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు

# పివి.రావు ఆశయ సాధన కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*

మాల మహానాడు వ్యవస్థాపకుడు స్వర్గీయ పివి.రావు 73వ జయంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు జువ్వి నర్సింహా, సంగం నర్సింగరావు, రఘుపతి, శంకరయ్య, స్వామి, బాలరాజు, శివ, వల్లబోతు భాస్కర్, హరినాథ్, కుమారస్వామి, సురేష్, ఈసం మహేష్, యాదయ్య, అంజయ్య తదితరులున్నారు.

భువనగిరి



వార్త

# భారత సైన్యానికి మద్దతుగా ఆలయంలో ప్రత్యేక పూజలు



*గుండాల ,మే 10 ప్రభాతవార్త :*

ఆపరేషన్ సింధూరంలో కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ పై ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా గుండాల మండలం మరిపెడ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వం రామాయణంలో హనుమంతుడు విజయానికి సాంకేతం నిలిచినది ,అందుకనే భారత సైన్యానికి విజయం సాంకేతం వెళ్లాలని తెలుపుతూ అందుకు సంఘీభావం తెలుపుతూ గుండాల మరిపడిగ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ స్వామికి హనుమాన్ మాల ధారణ స్వాములు, మాజీ సర్పంచ్ దుంపల శ్రీను స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి బండారి సుభాష్ హనుమాన్ స్వాములు హనుమాన్ విగ్రహానికి సింధూరం వేయడం జరిగింది. అలాగే ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి భారతసైన్యం విజయం సాధించాలని పాకిస్తాన్ తగిన బుద్ధి చెప్పాలని పూజలు చేశారు. .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శంకరచారి, రామాచారి హనుమాన్ మాలధార స్వాములు గురుస్వామి బండారి సుభాష్ ,మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్, దొంతి నరసింహారెడ్డి, శ్యామల ఉప్పలయ్య, సింగారం సొమ్మల్లు , ఉడుత యాకన్న, తేరాల మహేందర్ , పసునూరి సోమనారాయణ , రెడ్డి రాజుల క్రాంతి , వంగరి సతీష్, లింగంపల్లి పరుశరాములు ,గూడెపు తేజ , పరుశరాములు , లింగంపల్లి మహేష్ , జేరిపోతుల వెంకటేష్, నరసింహులు, మనీ, మధు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ప్రవేశానికి కౌన్సిలింగ్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 202526 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రదమ సంవత్సరంలో ప్రవేశము కొరకు 202425 విద్యా సంవత్సరము పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు ఈనెల 15న ,బాలికలకు ఈనెల 16న ఉదయం 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలుర), మిర్యాలగూడ (అవంతిపురం) లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. కౌన్సిలింగ్ కు హాజరగు విద్యార్థినీ విద్యార్థులు బదిలీ ధృవీకరణ పత్రము,పదవ తరగతిలో సాధించిన మార్కుల మేమో (202425), స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్. కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (202425, గ్రామీణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.1,50,000 పట్టణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.2,00,000 కు మించరాదు), ఆధార్ జిరాక్స్ మరియు స్పోర్ట్స్, అర్ఫాన్, పీహెచ్సీ ధృవీకరణ పత్రములు, 3 కలర్ ఫోటోలు, రెండు జతల నకలు కాపీలుతో హాజరు కాగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ రీజియన్ ఇ.బలరాం తెలిపారు. బాలుర కళాశాలలైన మిర్యాలగూడ (అవంతిపురం), దామరచర్ల, పెద్దవ ూర, దేవరకొండ , హుజూర్ నగర్ (మేళ్లచెరువు), మునుగోడు (సంస్థాన్ నారాయణపూర్), బాలికల కళాశాలలైన కొండమల్లేపల్లి, దామరచర్ల (ఆర్ జె సి), మిర్యాలగూడ, దామరచర్ల, తుంగతుర్తి, చివ్వెంల కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఎసి, ఎంఈసి , ఏ అండ్ టి ,ఇసిటి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల యందు ప్రవేశం పొందగోరే బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కేటీఆర్‌కు దట్టీ కట్టిన హుస్సేన్

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీఆర్ఎస్ యువజన విభాగంన నాయకులు, తెలంగాణ ఉద్యమంలో మండలంలో కీలకంగా పనిచేసిన తెలంగాణ వాది షేక్ హుస్సేన్ దట్టీ కట్టి స్వాగతం పలికారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో షేక్ హుస్సేన్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగంతో పాటు జాగృత సంస్థ కార్యకలాపాల్లో కవితతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. హుస్సేన్ స్వగ్రామం తల్లాడ మండలం కుర్నవల్లి కాగా కేటీఆర్‌తో హుస్సేన్ తనది ఈ మండలమేనని చెప్పగా సంతోషించారు.

## పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

## సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు



*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని జిల్లా ఎస్పీ మహేష్ గితే ఐపిఎస్ తెలిపారు. శనివారం జిల్లాలోని మిడ్ మ్యానేర్ డ్యామ్ లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

## శనిగరం గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి

## -- 33 కెవి లైన్ వేయడం ఆపి వేయాలి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ప్రస్తుతం 11 కెవి లైన్ ఉంది. ఇప్పుడు 33 కెవి లైన్ వేయడానికి పనులు ప్రారంభించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామ ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతూ గ్రామంలో 33 కెవి లైన్ వేయడాన్ని ఆపివేయాలని, గ్రామ చివరి నుండి వేయాలని కోరుతూ కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ కి వినతి పత్రం సమర్పించారు. గతంలో 11 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్ కు గురైన వారు, అవయవాలను కోల్పోయిన వారు ఉన్నారని, 33 కెవి లైన్ వల్ల కరెంట్ షాక్‌తో ప్రమాదం మరింత పెరుగుతుందని భయపడుతున్నామని, గ్రామ ప్రజల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని భయాందోళన చెందుతున్నారు. గ్రామ చివరి నుండి 33 కెవి లైన్ వేయించడం ద్వారా గ్రామ ప్రజల భద్రతను కాపాడవచ్చని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు తగు ఆదేశాలు జారీ చేసి, గ్రామ ప్రజల భద్రతను నిర్ధారించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ ని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## పిఎస్సీ శంకుస్థాపన,గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం



*గట్టుప్పల్,10మే,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూమిపూజ,గ్రంథాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన చేసి అనంతరం నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాలు,అదేవిదంగా విజ్ఞాన కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో డిసిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్,కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్,దండు యాదగిరిరెడ్డి,కాంగ్రెస్ నాయ కులు పాశం సురేందర్‌రెడ్డి,మేతరి యాదయ్య,రాందాస్‌శ్రీనివాస్,ఆర్డీవో శ్రీదేవి,ఎమ్మార్వో రాములు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి బీటెక్ విద్యార్థిని హైద్రాబాద్‌లో ఆత్మహత్య...?

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని ఇబ్రహీం పట్టణంకు సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ విద్యార్థిని అయిలూరి భావన (22) శనివారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన భావన తల్లిదండ్రులు గ్రామంలో ఉన్న ఓ బ్యాంక్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. తండ్రి శేషిరెడ్డికి ఇద్దరు కుమార్తెలు కాగా భావన బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుండగా ఆమె సోదరి జూబ్లిహిల్స్‌లోని బిఎస్‌సి నర్సింగ్ కళాశాలలో చదువుతోంది. భావన మొదటి నుంచి చదువులో మెరిట్ విద్యార్థిని కాగా, శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ కళాశాల యాజమాన్యం గోల్డ్‌మెడల్ అందజేయనుండటంతో శుక్రవారం కుర్నవల్లి రాకుండా కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఉండి ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు యూనివర్శిటి వార్డెన్ భావన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, పోలీస్‌లకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

### కుర్నవల్లిలో విషాదం...

భావన కళాశాలలో ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలియగానే కుర్నవల్లిలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కళాశా ఆవరణలోగల హాస్టల్లో చేర్పించి పిల్లలను ప్రయోజకులను చేయాలనుకున్న వారి ఆశలు అడియశలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే అన్నెం కోటిరెడ్డి, గంటల వెంకటాచారితో పాటు మరి కొందరు హుటాహుటీన హైద్రాబాద్ తరలివెళ్ళారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దయానంద్



*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తెలగారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అంజనాపురం మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావు ఇంట్లో నాయకులతో ముచ్చటించారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, అడపా అనిల్, గణేశుల రవి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, తూము నరసింహారావు, వారాల అజయ్ ఉన్నారు.




## బొజ్జ సైదమ్మకు సైదులు ఆర్థిక సాయం



*మునుగోడు మే 10 ప్రభాత వార్త*

మండల కేంద్రానికి చెందిన బొజ్జ సైదమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మృతదేహాన్ని సందర్శించి పుష్పమాల వేశారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం ఇచ్చారు. అలాగే, సాయంగా రూ.5000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ, "మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితోనే, ఆపదలో ఉన్న కుటుంబాలకు తోచినంత సాయం అందిస్తున్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, కురుమూర్తి ముత్తయ్య, మాజీ వార్డు సభ్యులు పందుల నర్సింహా, జీడిమడ్ల పరమేశ్,దుబ్బ రామలచ్చయ్య,పందుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన గుత్తా

### .శ్రీ పార్వతి సమేత కేదారేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*మునుగోడు మే 10 ప్రభాత వార్త*






మునుగోడు మండల కేంద్రంలో నూతనంగా ఆధునికీకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులను, స్థానిక నాయకులను పీసీసీ అధ్యక్షుడికి రాజ్ గోపాల్ రెడ్డి పరిచయం చేశారు. అనంతరం వారు రాజ్ గోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన తేనేటి విందును స్వీకరించారు. విందు అనంతరం మునుగోడు మండలం కోతులారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత కేదారేశ్వర స్వామి, నాభిశిల బొడ్రాయి తృతీయ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి హాజరయ్యారు. వారికి బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్వాగతం పలికారు. వేదమంత్రోచరణ మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, వేంరెడ్డి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తేరట్‌పల్లిలో ముత్యాలమ్మతల్లి తృతీయ వార్షికోత్సవం

*గట్టుప్పల్,10మే,ప్రభాతవార్త:*



మాజీ ఎమ్యెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం తేరట్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మతల్లి తృతీయ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా జరిగి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, గ్రామస్తులు,ఇతర రాజకీయ పార్టీ నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ముత్యాలమ్మ తల్లి ఆశిస్సులు అందుకునే భాగ్యం కలిగిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంతో భక్తి శ్రద్ధలతో వైభవంగా సాగింది.

## యాదగిరి కుటుంబాన్ని పరామర్శించిన ఉషయ్య



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 10

ఇటీవలి మృతి చెందిన బెండల్ పహాడ్ గ్రామానికి చెందిన జిల్లా యాదగిరి దశదిన కర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తొడుసు వీరయ్య, కందాల వెంకటరెడ్డి, లోడంగి శ్రీనివాస్, బందారు ప్రతాపరెడ్డి, కొణతం రామ్ రెడ్డి, సైదిరెడ్డి, నర్సి రెడ్డి, చింటూ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## సైనికులకు శక్తి నివ్వాలని ప్రత్యేక పూజలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 10

పాకిస్తాన్ దుశ్చర్యలను తిప్పి కొడుతూ ఒక వైపు దేశ రక్షణ మరో వైపు దాయాది దేశం చేసిన ఉగ్రదాడులకు ధీటైన పోరాటం చేస్తున్న వీర సైనికులకు మనోధైర్యం, బుద్ధిబలం, శారీరక శక్తిని ప్రసాదించాలని కోరుతూ మన భారత సైనికులు చేసే యుద్ధం గెలవాలని సైనికులకు మరింత బలం చేకూరాలని శనివారం నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ ఐకతమ్యంతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో నార్కట్పల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షుడు ఇడుకుల్ల బిక్షమయ్య, పసునూరి దయాకర్, పవన్, ఆలయ అర్చకులు భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## యాదయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 10

మండలంలోని శేరుబావి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి రూ. 10000/- రూపాయాలు ఆర్థిక సహాయం అంద చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లందుల కిట్టు, మాజీ ఉపసర్పంచ్ జలెందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పబ్బతి రెడ్డి ,సంతోష్ రెడ్డి, అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, అలుగు బెల్లి నర్సి రెడ్డి, పులిపెల్లి నర్సి రెడ్డి, రేగట్టే సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం.

ప్రభాత వార్త నకిరేకల్ మే 10



నకిరేకల్ మండలం చందుపట్లకి చెందిన గాదే అర్జున్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, ఈ విషయం తెలుసు కున్న అతని చిన్ననాటి బాల్యమిత్రులు అందరు కలిసి ఆర్థిక సాయం 38,500 అందజేసినారు, ఈ నగదును ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి అందజేశారు, బాల్యమిత్రుడు చిన్ననాటి స్నేహితుడికి ఆర్థిక సాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని స్నేహితులు అన్నారు.

## విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



ప్రభాతవార్త నకిరేకల్ మే 10

నకిరేకల్ గుడిలో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కాంక్షి స్తూ భారత జవాన్లకు ఎలాంటి ఆపద కలగకూడదని ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడకూడదని హెచ్చరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి నకిరేకల్ లోని బాలబాలికలు సుమారు 150 మంది జాతీయ జెండాలు చేతపట్టుకొని స్వచ్ఛందంగా పాల్గొని భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో నంది నాగరాజు, గంజి కల్పన, ఉయ్యాల శ్రీను , గుండా వెంకటయ్య, గుండా అరుణమ్మ , గర్రె మురళి మోహన్, చినేని జానీ, బుచ్చాల వెంకన్న, జొర్రిగల శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న వీరేశం

ప్రభాతవార్త నకిరేకల్ మే 10

నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన బొట్టుపల్లి లక్ష్మణ్ కుమార్తె కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన వేముల వీరేశం అనంతరం కట్టంగూరు మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన వంగూరు ఐలయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. మాడుగుల పెళ్లి మండలం పోరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి, గారి వ్యక్తిగత నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన వేముల వీరేశం.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 10

డబ్బుతోనే జీవితం కాదు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే మంచి విద్య ఉండాలని తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ రుద్రవరం యాదగిరి అన్నారు. శనివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన బందారు దేవహర్షిణి ఇటీవలి ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలోనే రెండో ర్యాంకులో నిలిచినందుకు గాను అభినందిస్తూ ఘనంగా శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య ,తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు బంధారపు శివరాం ప్రసాద్ , భువనగిరి పార్లమెంట్ ఎస్సీ సెల్ నాయకులు చింత లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ మండల మాజీ కార్యదర్శి చింతరాజు, చెన్నారపు సత్తయ్య, కందుకూరి




## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవి



ప్రభాతవార్త నకిరేకల్ మే 10

హైదరాబాదులో సరూర్ నగర్ అతిథిదేవోభవ ఫంక్షన్ హాల్ లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాముల యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ , రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ , ఐదు సంవత్సరముల నుంచి సంఘంలో చురుకుగా తిరగటం చూసి మూడు సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా అధ్యక్షుడునిగా పనిచేయడం జరిగినది కావున మన సేవలను గుర్తించి మళ్లీ నాకు పెద్ద పోస్టును జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా తిరుగుడు రవి యాదవ్ 32 జిల్లాల యాదవ నాయకులు అధ్యక్షుల ఆధ్వర్యంలో నియమించడం జరిగినది, మన యాదవులకు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో 32 జిల్లాల యాదవ నాయకులు యాదవ నాయకులు యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య సయ్య యాదవ్, జటంగి ముత్తయ్య యాదవ్, లక్ష్మి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ వేతనాలు పెంపు

చిట్యాల మే 10 ప్రభాతవార్త

చిట్యాల రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్, మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ కు నూతన వేతన ఒప్పందం జరిపి, వేతనాలు పెంచినట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. శుక్రవారం నాడు రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కు మధ్య చర్చలు జరిపి, నూతనంగా డ్రైవర్లకు ఉన్న వేతనం పై 2250లు, రోజువారి కూలీలకు రోజు పనికి రూ 60లు, ఎనిమిది గంటల పనికి రూ40 లు అదనంగా ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్లు తెలిపారు. రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ కు, మిల్లు యజమానులకు మధ్యవర్తిగా సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి చర్చలలో పాల్గొనగా, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు, కార్యదర్శి పోలా పెద్దయ్య, మిల్లర్లు పందిరి శ్రీను, వేలుపల్లి శంకరయ్య, వనపర్తి వెంకటేశ్వర్లు, రమేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, నాయకులు రాచకొండ శ్యాం సుందర్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏళ్ల మారయ్య, కార్యదర్శి తిరుపతి, నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక..

.... ప్రభాతవార్త నకిరేకల్ మే 10



నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మంగళపల్లి జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉదయం 12 గంటలకు జూనియర్ బాల బాలికల హ్యాండ్ హ్యాండ్ బాల్ జిల్లా జట్టు సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు, ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేస్తామన్నారు జూన్ 4 నుంచి ఆరు వరకు మంగళపల్లిలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆసక్తి గలవారు ఈ పోటీలో పాల్గొనవచ్చని జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు.

# ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**నాగార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ .డా. సముద్రాల ఉపేందర్**

*నల్గొండ. ప్రభాతవార్త .మే 10*



నాగార్జున ప్రభుత్వ కళాశాలలో 20252026 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందడానికి దోస్త్ ఆన్ లైన్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ కళాశాలలో పిహెచ్.డి. పూర్తి చేసిన, యూజిసి నెట్, సెట్ లాంటి అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని అన్నారు. నూతన భవన సముదాయంలో వర్చువల్ తరగతి గదులు, విశాలమైన ఆట స్థలం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునికమైన ప్రయోగశాలలు, పూర్తిగా డిజిటలైజ్ చేయబడిన అరవై వేల పుస్తకాలతో గ్రంథాలయం విద్యార్థులకు ఉపయుక్తంగా ఉందని అన్నారు. ఇందులో తెలుగు, హిందీ, ఉర్దూ, ఆంగ్ల పత్రికలతో పాటు అనేక మాస పత్రికలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే కాంపిటేటివ్ మేగజైన్స్ ఉన్నాయన్నారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విభాగాలు కూడా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నాయని అందుకే విద్యార్థులు దోస్త్ ద్వారా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకొని డిగ్రీలో చేరుటకు నాగార్జున ప్రభుత్వ కళాశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉత్తమ విద్యతో పాటు విద్యార్థులకు అధునాతన జిమ్, బస్ పాస్ సౌకర్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కూడా ఉందని తెలిపారు. ఇంటర్మీడియేట్ పాసైన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరాలని కోరారు. ఇంకా మరెన్నో అవకాశాలను అందిపుచ్చుకోగలిగిన నాగార్జున ప్రభుత్వ కళాశాలకు మొదటి ప్రాదాన్యతనిచ్చి తమ ఉజ్వల భవిష్యత్ ను బంగారుమయం చేసుకోవాలని కోరారు. మొదటి విడత అడ్మిషన్ ప్రక్రియకు చివరి తేది మే 21 అని, దోస్త్ ఆన్ లైన ద్వార రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మే 10 నుండి మే 22 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన తరువాత మే 29న సీట్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు. జూన్ 6 వ తేదీలోపు విద్యార్థులు ఆన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వాలని తెలిపారు.దోస్త్ కోఆర్డినేటర్ డా. పరంగి రవికుమార్ మాట్లాడుతూ చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం ద్వారా విద్యార్థులు బకెట్ సిస్టంలో తమకు నచ్చిన కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని అన్నారు. కళాశాల 11 గ్రూపుల్లో డిగ్రీ ఆఫర్ చేస్తున్నదని వివిధ కోర్సుల్లో మొత్తం 1560 సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు. బిబిఎ, బిసిఎ, బిఎస్సీ హానర్స్, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్ లాంటి అరుదైన కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇతర వివరాలకు దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్స్ రాజశేఖర్ (9985824737), నాగరాజు (9394738401) లను సంప్రదించవచ్చని తెలిపారు.

# వృత్తిని మార్చి ప్రవృత్తిగా చోరీలు చేస్తున్న వ్యక్తి అరెస్టు

**22 లక్షల విలువ చేసే 22 తులాల బంగారు ఆభరణాలు.రెండు కటింగ్ మిషిన్లు, గ్లోవ్స్ .ఒక సెల్ ఫోన్ స్వాధీనం.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

*నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త:*




మే 10 జల్సాలకు అలవాటుపడి చేస్తున్న వృత్తిని వదిలి ప్రవృత్తిగా చోరీలు చేస్తున్న వ్యక్తిని పోలీస్ లు పట్టుకుని కటకటాల్లో కి పంపారు. ఇంటి గేటుకు తాళము వేసి ఉన్న ఇళ్లే టార్గెట్‌గా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని నల్లగొండ వన్ టౌన్ పోలీస్ లు పట్టుకున్నారు.ఈ కేసు వివరాలు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నల్గొండ మండలము కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలడుగు నరేష్ సుతారి మేస్త్రి పనిచేసేవాడు. విపరీతంగా జల్సాలకు అలవాటుపడి అప్పులు కావటంతో చోరీలు చేయటం ప్రవృత్తిగా మార్చుకున్నాడు .గడిచిన మూడు నెలలుగా నల్గొండ పట్టణంలో ని పలు కాలనీలలో గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్ళలో గుర్తుతెలియని వారు దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీలపై ఆయా పరిధిలోని పోలీసు స్టేషనల్లో కేసులు నమోదవుతుండటంతో జిల్లా ఎస్పీ నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి ని నిఘా పెట్టాలని ఆదేశించారు .డీఎస్పీ పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ముగ్గురు ఎస్ఐలతో మూడు టీం లు ఏర్పాటుచేశారు . ఈ క్రమంలో శనివారం ఉదయం పాతబస్తీలోని బంగారు ఆభరణాల దుకాణం దగ్గర ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తున్నాడు . అనుమానం వచ్చి అతన్ని విచారించగా చోరీ చేసిన బంగారు ఆభరణాలు విక్రయించటానికి వచ్చినట్లు అంగీకరించాడు. దీంతో అతన్ని స్టేషన్ కు తరలించి విచారించగా ఈ ఏడాది జనవరి నుండి ఏప్రిల్ వరకు నల్లగొండ పట్టణంలో మొత్తం పది ఇండ్లలో మెయిన్ డోర్ హ్యాండిల్‌ను కటింగ్ మెషిన్ సహాయంతో కట్ చేసి ఇంట్లోకి ప్రవేశించేవాడు . ఇంట్లోని బీరువాల ను పగలకొట్టి బంగారు ఆభరణాలు, నగదు , విలువైన వస్తువులను దొంగతనం చేసేవాడు. నేరం చేసేటప్పుడు హ్యాండ్ గ్లోవ్స్ తొడుక్కొని మరీ చోరీల కు పాల్పడేవాడు . దొంగిలించిన సొత్తును విక్రయించి వచ్చిన డబ్బులను మద్యం ఇతర చెడు వ్యసనాలకు జల్సాగా ఖర్చు చేసేవాడని ఎస్పీ వివరించారు.నిందితుడు చిన్నతనం నుండే దొంగతనాలకు అలవాటు పడి తాగుడుకు, చెడు వ్యసనాలకు బానిసై గతంలో 4 కేసులలో శిక్ష పడి జైలుకు వెళ్లి వచ్చినా ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి చోరీలకు పాల్పడుతున్నాడని తెలిపారు ఇతనిపై వన్ టౌన్ లో ఎనిమిది , టూ టౌన్ లో ఒకటి, రూరల్ స్టేషన్లలో ఒక కేసు నమోదు అయినట్లు ఎస్పీ వెల్లడించారు.వరుస దొంగతనాల కేసును ఛేదించిన డీఎస్పీ కే శివరాం రెడ్డి ,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు సైదులు, సందీప్, గోపాల్ రావు, సిబ్బంది వెంకన్న, వెంకట్ నారాయణ, రబ్బానీ, లింగా రెడ్డి, షకీల్, శ్రీకాంత్, సైదులు, కృష్ణ, అంజద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## టిడిపి సభ్యత్వ నమోదు డిజిటల్ కార్డుల పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త, మే 10:*



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సభ్యత నమోదు డిజిటల్ కార్డులను అనుముల మండలంలోని కొత్తపల్లి, పంగవానికుంట తండా, అల్వాల, తే, హాలియా, అనుముల, ఇబ్రహీంపేటలో తెలుగుదేశం పార్టీ నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిలు నువ్వు అరుణ్ కుమార్ , వస్కుల కృష్ణయ్యలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామ కమిటీలను వేశారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కంచర్ల వెంకన్న, సీనియర్ నాయకులు షేక్ మినుల్లా, దుబ్బ రాంబాబు, వెంకటేశ్వర్లు, ఊర ఏసు, వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, వస్కుల రాజేష్, శ్రీనివాస్, రామానుజన్ రెడ్డి, సీతారాములు, ఏలేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త*

ఈ నెల 15వ తేదీ నుంచి ఆరో తరగతి నుంచి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు 15 రోజుల పాటు సర్వేల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుట్టపాక ఉననత పాఠశాల, నారాయణపురం ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ గోళి శ్రీనివాస్ తెలిపారు. శిక్షణ శిబిరంలో ఇండోర్, అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖణం విభాగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిభిరంలో పేర్లు నమోదు చేయించుకునేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.




## సీఎం సహాయనిది పేదలకు పెన్నిధి

*మే 10 ప్రభాత వార్త తిప్పర్తి*



సీఎం సహాయనిధి పేదల పెన్నిధని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని నూకల వారి గూడెం. సైదుబాయి గూడెం. తిప్పులమ్మ గూడెం . తిప్పర్తి గ్రామాలలో సీఎం సహాయనిధి చెక్కులు శనివారం అందజేశారు నూకల వారు కూడా చెందిన నూకల నాగరాజు తిప్పర్తి షేక్ సైదా. చెక్కుల అందజేశారు అదేవిధంగా. తిప్పులమ్మ గూడానికి చెందిన జీడిపల్లి దుర్గమ్మ. గుర్రం శ్రీధర్ రెడ్డి కుటుంబాలకు చెక్కులు అందజేశారు. సైదుబాయి గూడెంలో దొడ్డే ని లక్ష్మమ్మకు చెక్కు అందజేశారు ఈ సందర్భంగా బద్దం సుధీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి నేరుగా చెక్కులు అందజేయడం జరుగుతుందని. ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలలో లబ్ధిదారులకు అందజేయడంలో సాయ సహకారాలు చేయడం ఇది ఒక మంచి గొప్ప అవకాశం అని అన్నారు వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు పార్టీలకతీతంగా కేవలం అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పల్లె ఎల్లయ్య. నల్ల రాజ్ శ్రీనివాస్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి. బత్తుల సోమరాజు. గోలి జగన్ రెడ్డి. నూకల విజయ్ .తుమ్మల నాగరాజు. ఎశ బోయిన పరశురాం. గుండెబోయిన సైదులు. తండు సైదులు గౌడ్. నూకల సైదులు గుండెబోయిన అశోక్. నూకల అశోక్ అరవింద్. జీడిపల్లి నవీన్ రెడ్డి. గోంద్ర పిచ్చయ్య. మేడబోయిన శివ. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ రీజియన్ గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశం

*నల్గొండ ప్రభాతవార్త. మే 10*

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 202526 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రదమ సంవత్సరంలో ప్రవేశము కొరకు 202425 విద్యా సంవత్సరము పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు తేదీ.15.05.2025 మరియు బాలికలకు తేది. 16.05.2025 న ఉదయం 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలుర), మిర్యాలగూడ (అవంతిపురం) లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అట్టి కౌన్సిలింగ్ కు హాజరగు విద్యార్థినీ విద్యార్థులు 1.బదిలీ ధృవీకరణ పత్రము. 2. పదవ తరగతిలో సాధించిన మార్కుల మేమో (202425), 3. స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్. 4. కుల ధృవీకరణ పత్రము, 5. ఆదాయ ధృవీకరణ పత్రము (202425, గ్రామీణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.1,50,000/మరియు పట్టణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.2,00,000/ కు మించరాదు). 6. ఆధార్ జిరాక్స్ మరియు స్పోర్ట్స్, అర్ఫాన్, శిబీది ధృవీకరణ పత్రములు, 3 కలర్ ఫోటోలు, రెండు జతల నకలు కాపీలుతో హాజరు కాగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ రీజియన్ శ్రీ ఇ.బలరాం తెలిపారు. బాలుర కళాశాలలు: మిర్యాలగూడ (అనంతపురం), దామరచర్ల, పెద్దవూర, దేవరకొండ , హుజూర్ నగర్ (మేళ్లచెరువు), మునుగోడు (సంస్థాన్ నారా యణపూర్), బాలికల కళాశాలలు. , దామరచ ర్ల (శిరిది), మిర్యాలగూడ, దామరచర్ల, తుంగతుర్తి, చివ్వెంల కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఎసి, ఎంఈసి మరియు ఏ అండ్ టి మరియు ఇసిటి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల యందు ప్రవేశం పొందగోరే బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అనంతగిరి కొత్త రేషన్ కార్డు దరఖాస్తులో సాంకేతిక లోపం

## వెబ్ సైట్ లో కనిపించని అనంతగిరి మండలం ఆందోళనలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుదారులు

*అనంతగిరి మే 10 (ప్రభాత వార్త):*



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రజలకు సహాయంగా నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. ముఖ్యంగా పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించే ప్రయత్నం చేసింది.ఉగాది పండుగ నాటికి కొత్త కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైంది. అయితే,సాంకేతిక లోపాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు రేషన్ పొందే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి.వివరాలకు వెళితే అనంతగిరి మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీ లో సుమారు 25 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంలో జాప్యం చేయడంతో కొత్తగా పెళ్లైన జంటలకు కొత్త రేషన్ కార్డులు కలగా మిగిలిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటన రావడంతో వారిలో కొత్త ఆశలు చిగురించాయి.ఈమేరకు కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు భారీగా వచ్చాయి.ఇదిలా ఉండగా మీ సేవలో కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లిన దరఖాస్తుదారులకు వెబ్ సైట్ లో అనంతగిరి మండలం పేరు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల పేర్లు సైట్లు అనంతగిరి మండలం పేరు రేషన్ కార్డు వెబ్సైట్లో లేకపోవడంతో రెండు నెలలుగా వందల సంఖ్య కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులు సైట్ లో పేరు కోసం ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులకు ఆఖరి తేదీ ప్రకటిస్తే తమ పరిస్థితి ఏమిటని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులను నిలదీస్తున్నారు.సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను పొందలేక ఇబ్బంది పడుతున్న కొత్త రేషన్ కార్డు దారులు వెబ్సైట్ లో అనంతగిరి మండలం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం చొరవ తీసుకొని సాంకేతిక లోపాన్ని సరిచేసి అనంతగిరి మండలం లో ఉన్న కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు తీసుకోవాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా వెబ్సైట్లో అనంతగిరి పేరు మండలం కనిపించకపోవడం పట్ల రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలుపుతున్నారు.సాంకేతిక కారణాల రీత్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న మాట వాస్తవమేనని సమస్య పరిష్కరించేందుకు సంబంధిత సివిల్ సప్లై జిల్లా అధికారులకు సమాచారం అందించామని త్వరలోనే సమస్య పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

# పేదలకు అండ సిపిఐ జెండా

*నార్కట్పల్లి (ప్రభాతవార్త) మే 10*



దేశ స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి పేదల హక్కుల కొరకు 100 సంవత్సరాలుగా ఉద్యమిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ అన్నారు . సిపిఐ గ్రామ శాఖ మహాసభ పల్లెపాడు గ్రామం శనివారం నాడు జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మ వద్ద జెండాను శాఖ కార్యదర్శి ఆలకుంట నరసింహ ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వం అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని దివాళా తీయించడం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు వేల కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర ఖజానాను అప్పుల మయంగా చేయడం జరిగిందని విమర్శించారు.. రాష్ట్ర ప్రభుత్వము ఆరోగ్యానికి అమలకు చర్యలు చేపట్టాలని అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని, అకాల వర్షాల మూలంగా రైతులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకురాలు కల్మకొలను అండమ్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వనం వాసు, పులుసాని అనంతరెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, దుబ్బ నరసింహ , శిరబోయిన మల్లయ్య చెన్నయ్య, జిల్లా దశరథ, వనం శివరాములు, వనం శీను, సారగండ్ల గణేష్ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా ఆలకుంట నరసింహ. సహాయ కార్యదర్శులుగా దుబ్బ నరసింహ ,సిలువేరు వెంకట్ రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం

*నార్కట్పల్లి (ప్రభాతవార్త) మే 10*



తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 64 హామీలను ఇచ్చినా ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి అన్నారు.శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివకృష్ణ గార్డెన్లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు 64 హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రజలకు అందించడంలో విఫలమైందని ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉన్నదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ ఇప్పటినుంచే ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యలను తెలుసుకుని,వాటిపై పోరాటం చేయాలని తెలిపారు. అదేవిధంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి పాకిస్తాన్ మీద ప్రేమ ఉంటే పాకిస్తాన్ వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొరివి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, బీజేవైఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి ,లింగాల వీరయ్య, మల్లెబోయిన రమేష్ ,మునుకుంట్ల గణేష్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, ఏర్పుల చిన్న ,పాల్వాయి భాస్కరరావు ,తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్ణయంపై హర్షం

*మునగాల మే 10 (ప్రభాతవార్త)*

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఈనెల చివరిలోగా హైదరాబాద్ నగరంలో ప్రెస్ అకాడమీ నూతన భవనాన్ని ప్రారంభిస్తామని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ అకాడమీ కార్యాలయంలో ప్రకటించడం పట్ల మునగాల మండల ప్రెస్ క్లబ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో మునగాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని నిర్ణయించడం హర్షనియమన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రత్యేక జీవో విడ చేసి అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, అదేవిధంగా ఇంటి స్థలం లేని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండస్థలాలు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు అందించే అక్రిడేషన్ కార్డులనుఇప్పటికే రెండు మూడు దఫాలుగా రెన్యువల్ చేస్తున్న ప్రభుత్వం ఇకపై నూతన అక్రిడేషన్ కార్డులను అందించేందుకు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా, ప్రమాద బీమా కల్పిస్తూ నూతన చట్టం తీసుకురావాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కారం చూపేందుకు ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మునగాల మండల పాత్రికేయులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, టీ శ్రీనివాసరావు, కే కృష్ణమూర్తి, వి శివ, ఏ కృష్ణ, పి వెంకన్న, సిహెచ్ సీతారాం, ఎన్ రాజేష్, కే హరీష్ తదితరులు పాల్గొన్నారు

## అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం పుణ్యకార్యం

*మునగాల మే 10 (ప్రభాతవార్త)*



అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం పుణ్యకార్యం అని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ అన్నారు. మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన కె . నరేష్ పుట్టిన రోజు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి. గ్రామానికి చెందిన కె . గోపి !! శ్రావణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానాన్ని ప్రారంభించారు. ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో దాతలు. కె. నరేష్ కె .శ్రావణి. డి.గోపి. మనస్వి నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

## చాట్లపల్లి అమూల్యకు సత్కారం



*రాజాపేట, మే 10 (ప్రభాతవార్త)*

రాజపేటకు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్దు సునీతల కూతురు చాట్లపల్లి అమూల్య డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా స్వగ్రామమైన గొల్లపల్లిలో ప్రత్యేకంగా అభినందన సభను ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంధువులు, ఆప్తులు, అమూల్యను ప్రత్యేకంగా అభినందించి పూలమాలలు, ప్రత్యేక జ్ఞాపికలు, శాలువలతో సత్కరించారు. పేద కుటుంబానికి చెందిన అమూల్య చదువుకు డబ్బు అవసరం లేదని, ఆర్థికంగా లేనివారు కూడా సరస్వతి కటాక్షం పొందొచ్చని నిరూపించారు. ఉత్తమ ర్యాంకు సాధించి ఆదిలాబాద్ లోని రాజీవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తిచేసిన ఆమె పీజీ పూర్తి చేసిన తర్వాత గ్రామీణ ప్రజలకు, పేదలకు తనవంతు బాధ్యతగా సేవలందించనున్నట్లు చెప్పింది. చాట్లపల్లి అమూల్యను మొదటగా రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరు రాజు, పెద్ది సంతోష్, ఉప్పల రమేష్, వేణు తదితరులు సత్కరించారు. వేద ఆశీర్వచనం చేసిన చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి అభిషేక లడ్డు ప్రసాదం పులిహోరను అందజేసి భద్రాద్రి సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ తలంబ్రాలతో ఆశీర్వదించారు. ప్రత్యేక స్క్రీన్ ను ఏర్పాటు చేసి అమూల్య ఇప్పటివరకు జరిగిన జీవనశైలిని వివరించారు. సోదరుడు అరవింద్ సంతోషం వ్యక్తం చేశారు.

# మాలల హక్కుల కోసం సాధనకు కృషి చేయాలి

*మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త*

మాలల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాలల జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. శనివారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపులోని నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ అధ్వర్యంలోమాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల విగ్నేశ్వరరావు 73వ జయంతిసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతి కోసం విఘ్నేశ్వరరావు ఎంతో పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, టిఎస్ఆర్టీసి ఎస్సీఎస్టీ ఇడబ్ల్యూఎజిల్లా రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి



వెంకటరత్నం, మాలమహానాడు రాష్ట్రకమిటి సభ్యులుతాళ్లపల్లి నరేష్, కరుణాకర్, నగేష్, నాగటి గిరి, బొప్పని రవి, ఎలిజాల ఏడుకొండలు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ ౹ పురం గ్రామంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బొడ్రాయి ( నాభి శిల ) విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం తో పాటు అమ్మవారి స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ ౹ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి దేశ గురువు మంగళకర సౌజన్యంతో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి, సూరమాంబ తల్లి, వనం ఎల్లమ్మ తల్లి, వనం మైసమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్టవిగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో



భాగంగా ఒడి బియ్యం, బోనం గం పల ఊరేగింపుతో బోనాల సమర్పణతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో బంధుమిత్రుల రాకతో పాటు సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకను ఆనందోత్సాల మధ్య ఘనంగా నిర్వహించారు.

# మతతత్వ కుట్రలను తిప్పికొట్టాలి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ. మే 10 ప్రభాతవార్త*

మతతత్వ ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండోపాక్ యుద్ధం వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతుందని యుద్ధాన్ని నివారించేందకు శాంతి చర్చలకోసం అంతర్జాతీయ సమాజం, కదలాలని కోరారు. ఉగ్రవాదులు విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక టూరిస్టులను హత్యచేయడం భారతీయులందరిని కలిచివేసిందని,, ఇది దుర్మార్గ చర్య అన్నారు. అందుకు పాకిస్థాన్ కనీస పశ్చాతపం ప్రకటించకపోవడం, కాల్పుల ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులను ఇండియాకు అప్పగిస్తామని చెప్పక పోవడంతో భారత్ అనివార్యంగా చర్యలకు దిగిందన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధంతో ఆస్తినష్టం, ప్రాణ నష్టం సంభవించే అవకాశం వుందని దీనిని నివారించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలన్నారు. యుద్ధ సమయంలో దేశంలో మత విద్వేశాలు రగిలించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నాలు చేసే అవకాశం వుందని ఇలాంటి



ఘటనల పట్ల అప్రమత్తంగా వుండి ఐక్యతతో మతతత్వ, ఉగ్రవాద కుట్రలను తిప్పికొట్టాలన్నారు. యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు, ప్రజలకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. యుద్ధం కారణంగా దేశంలో పౌరులకు, ఆస్తులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి చర్చలు చేసి యుద్ధాన్ని నివారించాలని సిపిఎం పార్టీ ఆకాంకిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రవి నాయక్, డా. మల్లు గౌతంరెడ్డి, జిల్లా నాయకులు, పాదూరి శశిధర్ రెడ్డి, పరుశు రాములు, ఎండి అంజాద్, తిరుపతి రాంమూర్తి పాదూరి గోవర్తనా, రామారావు పాల్గొన్నారు.

## తల్లీ నీకు వందనం

*మిర్యాలగూడ. మే 10 ప్రభాతవార్త*

తల్లీ నీకు వందనమంటూ ఆ కుటుంబంలోని నలుగురు ఉద్యోగులు తన తల్లికి మాతృ త్వపు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తల్లి త్యాగం ఆమె నింపిన స్పూర్తి తో ఒకే కుటుంబం లో ముగ్గురు వైద్యులు గా మరొకరు ఎఫ్ సీఐ లో క్వాలిటీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగాలు చేస్తూ, డాక్టర్ కావాలనుకున్న తన తల్లి మహిముదా బేగం కలలు సాకారం చేసిన ఆమె సంతానం ఆమెకు మాతృత్వ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ గులాం సుభాని, మహిముదా బేగం దంపతులు. మహిముదా కి చిన్న నాటి నుంచే డాక్టర్ కావాలని కోరిక. అప్పటి ఆర్థిక కుటుంబ పరిస్థితిల నేపథ్యంలో ఆమె కోరిక తీరలేదు. డాక్టర్



కావాలన్న తన ఆసక్తిని తన సంతానానికి తెలుపుతూ పెంచింది. ఆమె మాటలు విన్న పెద్ద కొడుకు షేక్ లతీఫ్ జనరల్ సర్జన్ గా, రెండో కుమారుడు షేక్ ఫరీద్ ఎఫ్సీఐ లో క్వాలిటీ ఇన్స్పెక్టర్ గా, షేక్ మోయిద్ మిర్యాలగూడ మండలం ఆలగడప పీ హెచ్సీ లో డాక్టర్ గా సేవలు అందిస్తున్నారు. కూతురు వాసీం తబస్సుమ్ సింగరేణిలో డాక్టర్ గా పని చేస్తూ సేవలు అందిస్తున్నారు. తన తల్లి దండ్రుల ప్రోత్సాహం త్యాగం వలెనే తాము ఈ స్థాయిలో ఉన్నామంటూ వారికి వందనాలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

*మిర్యాలగూడ మే 10 ప్రభాతవార్త*

పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం చెందిన ఏపీ లోని గోరంట్ల మండలం కల్లి తండా కి చెందిన జవాన్ మురళీ నాయక్ కి శనివారం మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుంచి అమరవీరుల స్థూపం వద్ద మురళీ చిత్ర పటానికి నివాళులు అర్పించి కొవ్వతుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు. పొదిలి శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్లు దేశి రెడ్డి శేఖర్ రెడ్డి గంధం రామకృష్ణ. 25 వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి. నాయకులు రామలింగ యాదవ్. ధనావత్ భాస్కర్ నాయక్. సా రెడ్డి శంకర్ రెడ్డి. మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు జడ్పీటీసీ లు కౌన్సిలర్స్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...






## పోరెడ్డి రంగమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*మాడుగులపల్లి, మే 10ప్రభాతవార్త*



రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యక్తి గత సహాయకులు, పోరెడ్డి గూడెం గ్రామానికి చెందిన పోరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి పోరెడ్డి రంగమ్మ పరమపదించారని విషయం తెలిసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, కల్వాలపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతకాయల సతీష్ యాదవ్ , జూలకంటి సైదిరెడ్డి, మునగాల రామచంద్ర రెడ్డి ( ఆర్ సి రెడ్డి ), పాముల పాడు మాజీ ఎంపిటిసి కళింగ రెడ్డి, వంకు డోతూ యాదగిరి నాయక్ తదితరులున్నారు.

## మీ స్పూర్తి దేశానికి ఆదర్శం

*. త్రిపురారం. ప్రభాతవార్త :*



దేశ రక్షణలో మేము సైతం అంటూ దేశ సరిహద్దుల్లో సైనికులుగా వివిధ విభాగాల్లో పలు హోదాల్లో భారత సైన్యంలో పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన వారి తల్లిదండ్రులను శనివారం స్థానికులు ఘనంగా సన్మానించారు. స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుములశ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వీర జవాన్లు నగిరి శ్రీధర్, పడిశల మహేష్, బొడ్డు ఆంజనేయులు తల్లిదండ్రులైన నగిరి రామకృష్ణమ్మ మల్లయ్య, పడిశల వెంకమ్మ చిన్న మట్టయ్య, బొడ్డు సాలమ్మ పర్వతాలు లకు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ లో పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి పాద పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు గ్రామస్తులు ప్రస్తుతం దేశం దాయాది దేశం తో ఎదుర్కొంటున్న పలు సవాళ్లతో పాటు దేశ రక్షణలో మేము సైతం అంటూ సేవలందిస్తున్న గ్రామానికి చెందిన వీర జవాన్ల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులిజాల విష్ణు కుమార్, నగిరి వెంకన్న, ఆదినారాయణ, జంగిలి శ్రీనివాస్, దస్తగిరి, యాదయ్య శేఖర్ ఉన్నారు

## భారత్ సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

*తుంగతుర్తి. మే 10. ప్రభాతవార్త,*

మండల కేంద్రంలో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ పై ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా శనివారం జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. . పాక్ పై పోరాడుతున్న భారత్ సైన్యానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పలువురు అన్నారు. గోపగాని రమేష్ గౌడ్, తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, పెద్దబోయిన అజయ్, పాలవరపు సంతోష్, కాసం మల్లయ్య, పులిపంపుల సైదులు గౌడ్, గాజుల మహేందర్, కటకం వెంకటేశ్వర్లు, లాకవత్ యాకు నాయక్, ఎనగందుల గిరి, గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, పోలేపల్లి అశోక్, నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, లాలు, నాగరాజు, అక్కెనపల్లి నరేష్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




హుజూర్ నగర్ టౌన్, మే 10, ప్రభాతవార్త :
బంగారు షాపుల యజమానులు దుకాణాలలో దొంగతనాలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని హుజూర్ నగర్ సిఐ జి చరమందరాజు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న బంగారం దుకాణాల యజమానులతో దొంగతనాలు జరగకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తల విషయమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జి చరమంద రాజు వారికి పలు సూచనలు, జాగ్రత్తలు తెలిపా రు. ప్రతి బంగారు ఆభరణాల దుకాణ దారు షాపులో సీసీ కెమెరా లు ఏర్పాటుతో పాటు,మంచి లాకర్ సిస్టం అమర్చుకోవాలని తెలిపారు. భద్రతతో కూడిన షట్టర్స్ ఏర్పాటు, గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా బంగారం షాపు వద్దకు కొంతమంది దొంగలు గుంపుగా వచ్చి మాటల్లో పెట్టి ఏమార్చి దొంగతనం ఎలా చేస్తారో చక్కగా వివరించారు. అదే విధంగా షాప్ యజమానులు అందరు రాత్రి వేళలో షాపుల వద్ద సెక్యూరిటీ గార్డు ని ఏర్పాటు చేసుకో వాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ ఎస్ఐ జి ముత్తయ్య, ఏఎస్ఐలు బలరామిరెడ్డి, రమేష్, బంగారు షాపుల యజమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్ట ప్రకారం చర్యలు సీఐ



హుజూర్ నగర్ టౌన్,మే 10, ప్రభాతవార్త :
తల్లిదండ్రులు తమ పిల్లలు కుటుంబ సభ్యులైన మైనర్లకు బైకులు ఇతర వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబ డతాయని సీఐ జి చరమంద రాజు అన్నారు. శనివారం హుజూర్ నగర్ సిఐ కార్యాలయంలో ఇటీవల పలువురు మైనర్లు రహదారుల పై వాహనాలు నడిపి దొరకగా వారిని, వారి పేరెంట్స్ ని హుజూర్ నగర్ సర్కిల్ ఆఫీస్ లో సీఐ జీ. చరమంద రాజు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జి. చరమంద రాజు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు గల మైనర్లు ఎవరు బైకులు కార్లు వంటి వాహనాలు నడపరాదని, నడిపినచో వారిపై వారి తల్లి దండ్రులు లేదా కుటుంబ సభ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు అర్హత,అవగాహన లేకుండా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందన్నారు, ప్రతి తల్లి, తండ్రి తమ పిల్లలపై శ్రద్ధ తీసుకొని వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదా లు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య, గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, నేరేడు చర్ల ఎస్సై రవీందర్, మట్టంపల్లి ఎస్సై బాబు, పాలకీడు ఎస్ఐ లక్ష్మీ నారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జవానులకు మద్దతుగా క్రీడాకారులు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడులు చేస్తూ మన దేశాన్ని కాపాడుతున్న జవానులకు మద్దతుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో హాకీ క్రీడాకారులు భారీ ర్యాలీ జరిపారు. హాకీ క్రీడాకారులు హైస్కూల్ గ్రౌండ్ నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి మానవహారంగా నిలబడి జవానులకు మద్దతుగా నినాదాలు చేశారు.

## క్రీడా పోటీలతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త
క్రీడా పోటీలతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు, శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నర్సయ్య గూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరానికి దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్నుఅభినందించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, అలక సైదిరెడ్డి,మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్,కంపసాటి కృష్ణ,నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి,ఉదయ్ సింహారెడ్డి,మన్నెం సతీష్,మన్నెం వెంకన్న,నన్నేపంగ శ్రీను,బిక్షం,సందీప్, నాగరాజు,సైదులు నాయుడు,యారవసురేష్, చారి,ధనుష్, ఉదయ్,చందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 13 న జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, మే 10, ప్రభాతవార్త :
ఈనెల 13 న కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ ఐ సి భవన్ లో జరిగే బీసీ హక్కుల సాధన సమితి 3 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్ నగర్ పట్టణ సిపిఐ కార్యాల యంలో సంఘం మహాసభల కరపత్రా లు స్థానిక నాయకులతో కలిసి ఆవిష్క రించిన అనంతరం ఆయన మాట్లాడు తూ పాలకులు, జెండాలు, అజెండాలు మారినా బీసీ బ్రతుకులు మాత్రం మార లేదని అన్నారు. ప్రతి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఉద్ధరిస్తామని ఎన్నికల సమయాల్లో వాగ్దానాలు చేసి తీరా ఎన్నికల్లో లబ్ధి పొందిన అనంతరం బీసీల సంక్షేమం అభివృద్ధి పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గతం లో అధికారంలో ఉన్న ప్రభుత్వం బీసీ యువతకు స్వయ ఉపాధి అందిస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభు త్వం రాజీవ్ యువ వికాసం పేరు తో దరఖాస్తుల స్వీకరిస్తు పథకానికి అర్హత పేరుతో కొర్రీలు పెట్టి జనాభాలో 50!! పైగా ఉన్న బీసీలను మోసం చేస్తుందన్నా రు.ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావు ల రమేష్,రైతు సంఘం నాయకులు జక్కుల రమేష్, విద్యార్థి సంఘం నాయకులు కొమ్మరా జు వెంకట్, కందుల వెంకటేశ్వర్లు, స్టాలిన్, జడ వెంకన్న, జక్కుల శ్రీను సోమగాని కృష్ణ, బత్తిని మల్లయ్య, జక్కుల రమణ, సుందరయ్య పాల్గొన్నారు

## నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీసుల దాడి హేయమైన చర్య అని ఆరోపిస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం హుజూరాబాద్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం మూల స్తంభం లాంటిదని, ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా ఏపి పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ జిల్లా నాయకులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, చిరుకమారి సత్యరాజ్, శ్రీనివాస్, చందు, రమేష్, శ్రీధర్, రాజలింగం, ఎం. కిరణ్, సాగర్, అజీమ్, సాయిలు, ఫహీం, రాజు, రజనీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## విజ్ఞాన, వికాసాన్ని పెంపొందిస్తున్న వేసవి శిబిరం



నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త
నేరేడుచర్ల లోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంవిద్యార్థులకు విజ్ఞాన వికాసాన్ని పెంపొందించే విధంగా నిర్వహిస్తున్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ముఖ్య శిక్షకులు పిడి ఎం యాదగిరి, ఉపాధ్యాయులు ఏం సైదులు, ఎం నరసింహారావు, ఎన్ వెంకటేశ్వర్లు, ఏం బాలు, లాల్ సాహెబ్ ల పర్యవేక్షణలో విద్యార్థులు అధికసంఖ్యలోహాజరవుతూ సహపాఠ్య కార్యకలాపాల అభ్యసన క్రీడలు,యోగ, ధ్యానం, చెస్, క్యారమ్స్, చేతివ్రాత, ధారాళంగాచదవడం సాంస్కృతిక అంశాల్లో మెలకువలు బోధిస్తున్నారు, శిక్షణకుహాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు, విద్యార్థులు వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తు ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ప్రభుత్వం కల్పిస్తున్న సదవకాశాన్ని విద్యార్థులు అధికసంఖ్యలో హాజరై ఉపయోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు కోరారు

## కల్యాణమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

నేరేడుచర్ల మే10 ప్రభాతవార్త
మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో కృష్ణా నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో ఈనెల 11వ తేదీ ఆదివారం రాత్రి 12 గంటల నుండి వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున నిర్వహించే లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విశ్వబ్రాహ్మణ సంఘంమట్టపల్లి నిత్యాన్న దాన సత్రం అధ్యక్షుడు బొద్దుపల్లి సుందరయ్య, ప్రధాన కార్యదర్శి తూనికపాటి జగన్నాథచారి, కోశాధికారి కొండ త్రయంబకాచారి లు శనివారం నేరేడుచర్లలో కోరారు, కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఈనెల 12 సోమవారం 8 గంటల నుండి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రంలో విశ్వకర్మ , గాయత్రి మాత పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నేరేడుచర్ల,పాలకీడు, గరిడేపల్లి మండలాలతో పాటు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు ఆది, సోమవారాల్లో జరిగే కార్యక్రమాల లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## నేరేడుచర్లలో రాయితీపై 26.19 శాతం ఇంటి పన్ను వసూలు



నేరేడుచర్ల మే 10 ప్రభాతవార్త
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఐదు శాతం రాయితీపై 26.19 శాతం ఇంటి పన్ను వసూలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి తెలిపారు, నేరేడుచర్లలో 4014 గృహాలకు గా ను 1.26 కోట్ల రూపాయల ఇంటి పన్ను కు ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి వరకు ఐదు శాతం రాయితీ కల్పించగా 33 లక్షలు వసూలు అయినట్లు తెలిపారు2024 2025 సంవత్సరంలో 80.45 శాతం ఇంటి పన్ను వసూలు చేసి సూర్యాపేట జిల్లాలోని ప్రథమ స్థానం సాధించగా డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ నుండి ప్రశంసా పత్రం పొందిన విషయం విధితమే

# రైస్ మిల్లు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : సిపిఐ

*రాజాపేట మే 10 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిండా దోపిడీ చేస్తున్నారని పరువులు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లు కలిసి తరుగు, కోతలు విధించి ముంచుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం అన్నారు. శనివారం రాజపేట మండలంలోని బొందుగుల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజమైన కొమురయ్య అనే రైతు 546 బస్తాలు కాంటా చేసి లారీ నింపగా 8 బస్తాలు ఆలేరు మల్లికార్జున రైస్ మిల్లర్ కోత విధించినట్లు తెలిపారు. అలాగే రాజం సత్యనారాయణ 404 బస్తాలు కాంటా కాగా సదరు మిల్లర్ ఐదు బస్తాలు కోత విధించినట్లు తెలిపారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తా మీద 500 గ్రాముల నుంచి కిలోన్నర వరకు ఎక్కువ తూకం వేసి దగా చేస్తుండగా మళ్లీ మిల్లర్లు కోత



విధించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెయిటింగ్ చార్జ్ పేరున రైతుల నుంచి లారీ డ్రైవర్లు 1500 రూపాయలు తీసుకుంటున్నారని ఇలా రైతులును దోపిడీ చేయడం దారుణం అన్నారు. కరువుతో నష్టపోయిన రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మిల్లర్లు దగా చేయడం పట్ల విచారణ చేపట్టి కలెక్టర్ రైతుల డబ్బులు రికవరీ చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న మండల స్థాయి అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మిల్లర్లపై, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూల పోచయ్య, దువ్వల ఎల్లయ్య, బాల్ద శ్రీశైలం, పుట్ట గణేష్, జంగిటి సిద్దులు, పల్లె మల్లయ్య పాల్గొన్నారు.

## ధాన్యం చోరీ నుంచి వివరాలు తెలుసుకున్న తహసిల్దార్

*రాజాపేట, మే 10 ప్రభాతవా ర్త*



రాజాపేట మండలం నరసాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం రాసి నుండి సుమారు మూడు క్వింటాళ్ల ధాన్యం చోరీ కాగా శనివారం తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత పోలీసులతో కలిసి రైతు నమిల శ్రీహరితో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. అంతకుముందు ఇతర ఐపిపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలోని 61 లబ్ధిదారుల ను ఆమె ర్యాండం గా క్షేత్ర పరిశీలన చేశారు.

## వయోవృద్ధుల సంక్షేమం కోసమే కమిటీలు

*రాజపేట మే 10 ప్రభాతవార్త*

వయోవృద్ధుల సంక్షేమం కోసమే, సమస్యల పరిష్కారం కై కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రిటైర్డ్ ఎంఈవో బల్ల దామోదర్ అన్నారు. శనివారం నూతన గ్రామ పంచాయతీ లు గా ఏర్పడ్డ మొల్లగూడ, కొత్త జాలలో వయోవృద్దుల సంరక్షణ కు సంబంధించి చట్టాలు, నియమావలి పై యువకులకు,వృద్దులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మొల్లగూడ తాజా మాజీ సర్పంచ్ రాజు, జెన్నాపల్లి లక్ష్మ రెడ్డి కొత్త జాల తాజా మాజీ ఉప సర్పంచ్ కోట గిరి పండరి, జలీల్ గ్రామస్తులు, టాస్క్ నుండి బల్ల దామోదర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.రాజాపేట మండలం లోని అన్ని 23 గ్రామపంచాయతీల లో వయోవృద్దుల చట్టం 2007, నియామా వాళి2011, సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్,కరపత్రాలు పంపిణి ఆవిష్కరణ,అతికించుట,అవగాహహన వృద్దులకు, యువకులకు కల్పించి నట్లు బల్ల దామోదర్ బూర్గు మహేందర్ రెడ్డి లు చెప్పారు. గ్రామ కమిటీ ల ఏర్పాటు పురోగతి లో ఉందన్నారు.

# నయనానందకరంగా నృసింహా స్వామి వారి జయంతోత్సవాలు

**-కాళీయమర్ధన కృష్ణాలంకారం,శ్రీరామ అలంకారాల్లో దర్శనమిచ్చిన స్వామివారు**

**-దర్శించి పరవశించిపోయిన భక్తజనం**

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీనృసింహా



జయంతోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శ్రీస్వామి వారి కాళీయమర్ధన కృష్ణాలంకారం,శ్రీరామ అలంకారాల్లో దర్శనమిచ్చి భక్తుల



పరవశింజేశారు. మహోత్స వాలలో భాగంగా శనివారం దేవస్థానంలో ఉదయం నిత్య నృసింహా మూలమంత్ర హవనములు, లక్ష్మీ సూక్త, శ్రీవిష్ణు



సహస్రనామ పారాయణములు, అభిషేకాలు, నవకలశ స్నపనం, శ్రీస్వామి వారి, అమ్మవార్లకు లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని కాళీయమర్ధన కృష్ణాలంకార గావించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యాజ్ఞిక బృందం, వేదపండితులు, అర్చకులు, పారాయణీకులు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఆలయ తిరుమాఢ వీధులలో ఊరేగించారు. అదేవిధంగా



సాయంకాలం శ్రీస్వామి వారి దేవస్థానంలో నిత్య హవనములు, సామూహిక పారాయణం, నృసింహా మూలమంత్ర హవనం వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని శ్రీరామునిగా అలంకరించి హనుమంత వాహనంపై ఊరేగించారు. ఈ వేడుకలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు సంచాలకులు ఎస్.వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### -పాత గుట్ట ఆలయంలో



శ్రీపాత లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో సైతం నృసింహా జయంతి



మహోత్స వాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం నిత్య నృసింహా మూలమంత్ర హవనం, లక్షపుష్పార్చన వంటి క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంకాలం నృసింహా మూలమంత్ర హవనములు నిత్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపారు.

## యాదగిరి గుట్ట వార్త



## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



*తుర్కపల్లి, మే 10 ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ధర్మారం కర్వల గడ్డ తండా నుండి బిలియా నాయక్ తండా వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతవాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అని మహిళలను అడిగారు. ఈ సందర్భంగా సన్నబియ్యం వస్తున్నాయి. చాలా బాగున్నాయని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ,మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, బొత్త రాములు, పనిగట్ల సుదర్శన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వల్ల రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు గడ్డమీది నిఖిల్, పాంగల బాలకృష్ణ, గురు శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*డ్రిమోటకొండూర్ మే 10 ప్రభాతవార్త*



మ్తండల పరిధిలోని చామపూర్ గ్రామనికి చెందిన బైరపక భిక్షపతి ఇటీవల మరణించడంతో శనివారం భిక్షపతి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెన్నెల్లల సంజీవరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి సంజీవరెడ్డి ,నాయకులు వల్లల నవీన్ కుమార్ యాదవ్, గంగపురం శ్రీశైలం,రామచందర్ ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



*రాజాపేట, మే 10 ప్రభాతవార్త*

రాజాపేట మండలం పాముకుంట గ్రామం లో దుబ్బసి సాయిలు అనారోగ్యం తో మృతి చెందగా కుటుంబానికి జై భీం ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆదర్శ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటాపురం అశోక్, గట్టగల్ల కేశవులు, వెంకటాపురం రమేష్, లకుదరం సుధాకర్, దుబ్బసి ప్రకాష్, దుబ్బసి ప్రసాద్, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే రూ. 25 వేలు జరిమానా**

**జైలు శిక్ష అవగాహన సదస్సులో ఎస్పీ నరసింహ**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*




ఈనెల ఐదు నుండి సూర్యాపేట జిల్లా పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సూర్యాపేట పట్టణం, సూర్యాపేట రూరల్ పరిధిలో పట్టుబడిన 73 మంది మైనర్ పిల్లలను వారి తల్లిదండ్రులను పిలిపించి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు వాహన చట్టాలు, రోడ్డు భద్రత, ప్రభుత్వం అములోకి తెచ్చిన కొత్త నిభందనలు, జరిమానా, శిక్షలు, వాహన యజమానులపై, తల్లిదండ్రులపై చర్యలు మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు వాహన యజమానులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టాలు వాటి పరిణామాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల పటిష్టంగా పనిచేస్తుందని, ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాల నివారణలో కోసం నూతనమైన కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ఈనెల 5వ తేదీ రోజు నుండి వారం రోజులుగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ముఖ్య పట్టణాల్లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వాహనాలు నడుపుతున్న 239 మంది పిల్లలను గుర్తించి వాహనాలు సీజ్ చేయడం, కౌన్సిలింగ్ ఇచ్చారు.



ఈ స్పెషల్ డ్రైవర్ లో సూర్యాపేట పట్టణం , రూరల్ పరిసర ప్రాంతాల్లో పట్టుబడిన 73 మంది పిల్లలను వారి తల్లిదండ్రులను వాహన యజమానులను సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి శనివారము కౌన్సిలింగ్ నిర్వహించినామని తెలిపారు. పిల్లలు ఎదగడం అంటే భౌతికంగా కాదని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడం అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని వారికి వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాల బారిన పడేస్తున్నారు అని తెలిపారు. పిల్లలను ఆదిలోనే మంచి లక్షణాలు అలవరుస్తూ పెంచాలి, ఎవరైనా చెడు ప్రవర్తన కలిగి ఉంటే వారికి కౌన్సిలింగ్లు నిర్వహించి ,చట్టపరిధిలో అవగాహన కల్పిస్తూ మంచి మార్గం వైపు నడిచేలా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన నియమ నిభదనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఒక్కసారి పట్టుబడితే అతనికి 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని గుర్తు చేశారు, అలాగే గరిష్టంగా 25 వేల రూపాయల జరిమానా విధించడం తల్లిదండ్రులపై వాహన యజమానులపై చర్యలు తీసుకుంటూ జైలుకు పంపడం లాంటివి ఈ కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ లను కొనసాగిస్తామని వాహన చట్టాల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లోసూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి పార్థసారథి, సూర్యాపేట పట్టణ సిఐ వీర రాఘవులు, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సైలు ఆంజనేయులు బాలు నాయక్, సాయిరాం, ఏడుకొండలు, ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# అమరవీరులకు నివాళులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*




భారతదేశ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు దేశం చుట్టూ ఒక కవచమువలె భారత సైన్యం దేశ ప్రజలకి రక్షణ కల్పిస్తున్న సైనికులందరికీ సంఘీభావంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలన్నల్ సంతోష్ బాబు విగ్రహం వద్ద భారత పాకిస్తాన్ దేశ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు శనివారం సంఘీభావం ప్రకటిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పట్టణ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు శీను ఆర్ట్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరులందరికీ జోహార్ లార్పిస్తూ భారత సైన్యానికి వెన్నుదన్నుగా సూర్యాపేట పట్టణ ఆర్టిస్టుల సపోర్టు ఎప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూర్, ఖదీర్, వాసు, రాజు, సత్యం, లతీఫ్, శీను, నందు, శ్రీను, మనో, బాలాజీ, భవాని, భాను, సత్తి, హైమద్, శేఖర్, కీర్తి, అనిష్, రఘు, ప్రసన్న, సోము, తదితర ఆర్టిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విధ్య


*మద్దిరాల /మే 10:ప్రభాత వార్త:*



ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అనిపిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ బడులలోనే చేర్పించాలి అని మండల విద్యాధికారి కాట్ల రవికుమార్ అన్నారు శనివారం ముకుందాపురం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించి కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ముకుందాపురం పాఠశాలలో వంద శాతం ఫలితాలు రావడం అభిందనీయం అన్నారు. ప్రైవేట్ విద్య మోజులో పడి తల్లిదండ్రులు అప్పుల పాలు కావద్దు అన్నారు. మన ఊరి ప్రభుత్వ బడిలో మన పిల్లలు అందరిని చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేష్, శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి నాగయ్య, ఉప్పు కృష్ణయ్య, రేపాక లింగయ్య, బైరు తిరుమలేష్, కొరివి మధు, అలీముద్దీన్, బుస్సా వెంకటేశ్వర్లు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు

*మద్దిరాల మే 10 ప్రభాత వార్త:*



18సంవత్సరాలు నిండని చిన్నపిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని శనివారం తుంగతుర్తి మద్దిరాల, నూతనకల్ పోలీసు స్టేషన్ ల పరిధిలో చేపట్టిన సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడ్డ మైనర్లు వారి తల్లిదండ్రులకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని జరిమాణాలు విధిస్తామని హెచ్చరించారు. ఎస్ఐ లు వీరన్న , క్రాంతి కుమార్, గోపాల్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది మైనర్ల తల్లిదండ్రులు ఉన్నారు.

## రావులపల్లి అభివృద్ధికి కృషి చేసిన మహానీయుడు కేతిరెడ్డి విజయసేనారెడ్డి

**రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్**

*తుంగతుర్తి, మే 10. ప్రభాతవార్త,*



మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి విజయసేనారెడ్డి 34వ వర్ధంతి వేడుకల ను శనివారం రావులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖసంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజయసేనారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికీ విజయసేనారెడ్డి ఈ గ్రామానికి మంచినీటి సౌకర్యం రోడ్లు, ఎస్సీ కాలనీలో 150 ఇండ్లను నిర్మించి ఘనత ఇంద్రసేనారెడ్డిది అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, నన్నే బోయిన సుధాకర్, భూతం లింగయ్య, చింతకుంట్ల నగేష్, వీరన్న, ఐత వెంకన్న, లింగయ్య, రామ్మూర్తి, రవి, చింతకుంట్ల చింతయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విజయసేనారెడ్డి అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణకై ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు

*భువనగిరి రూరల్ మే 10 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా నుండి వినాయక చౌరస్తా వరకు అమరవీరుల కు నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్ఎన్ఎస్ స్టోన్, టైల్స్ జిల్లా అధ్యక్షులు చేగురి యేసేపు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ అనంతరం అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల కుటుంబలకు దేశ ప్రజలందరూ ఘన నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ హిరలాల్ నాయక్. శంకర్ నాయక్. దేవా నాయక్. సైదులు. శివ. నారాయణ. రవి నాయక్. బాలకృష్ణ. ఇక్బాల్ చౌదరి. లాయక్. ఇమ్రాన్. డి ఎన్ చారి, రత్నపురం శ్రీశైలం. తదితరులు పాల్గున్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎఎంసి చైర్మన్ వెంకటయ్యకు ఘన సత్కారం

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*

చౌటప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఆకుల ఇంద్రసేనారెడ్డిలు నియమితులు కావడం పట్ల హర్షం వ్యకతం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఎఎంసి కార్యాలయం ముందు ఘనంగా సత్కరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూలమాలలు, షాలువాలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకులు గుడ్డేటి యాదయ్య, బక్క శ్రీనాధ్, మేడి యాదయ్య, బోయ రాము, టి.యాదయ్య, చింతల సాయిలు, లందగిరి బీమయ్య, ఆరుట్ల లింగస్వామి, ఎర్ర శంకర్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతం, దొనకొండ కృష్ణ, చెంచల శ్రీనివాస్, గ్యార



సుధాకర్, ఊదరి యాదయ్య, బొడ్డు పరమేష్, ఊదరి నరేష్, నవీన్ తదితరులున్నారు.

## భారత ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు నివాళి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండల కేంద్రంలో శనివారం రోజు రాజకీయ పార్టీల కాతితంగా దేశ భద్రత దృశ్య పహాల్గంలో జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన పర్యాట కులకు బదులుగా ఆపరేషన్ సింధూర్ లో భాగంగా జరుగుతున్నా భారత్ పాకిస్తాన్ యుద్ధంలో వీర మరణం పొందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు కొవ్వొత్తులతో మండలాంలో ర్యాలీ తిసి అయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వీర మరణం పొందిన జవాన్ కుటుంబనికి భాజపా ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు దేశభద్రత కొరకు అమరులైన ప్రతి జవాన్ కు నివాళులు అర్పించడం జరిగింది

## రామన్న పల్లె లో ఉచిత కంటి వైద్య శిబిరం

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పట్టణంలోని భవాని హాస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామస్తులకు డాక్టర్ సాగర్ ఉచిత కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు ఉచితంగా మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని హాస్పిటల్ వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడు లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పంచాయతీ కార్మికులు పిలుప ునిచ్చారు. శనివారం గంభీంావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక మండల శాఖ అధ్యక్షుడు అక్కల అంజయ్య, ఉపాధ్యక్షుడు సకులవ్వ, సలహాదారుడు బరిగల బిక్షపతి, కార్మికులు రవి ఎల్లయ్య లక్ష్మి ఎల్లయ్య సత్యము, మోతే బాబాయ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన బలోపేతానికి కృషి చేయాలి.. రాష్ట్ర అధ్యక్షులు మ నోహర్..

*తంగళ్ళపల్లి ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ లోని శ్రీ రామ చిలుక బ్యాంకెట్ హాల్ లో కేటీఆర్ సేన సమావేశం మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కేటీఆర్ సేన రాష్ట అధ్యక్షులు మెంగని మనోహర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసేది ప్రజా పాలన కాదు ప్రజలను ముంచే పాలన అని ఎద్దేవ చేశారు. కెసిఆర్ నాయకత్వంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలనలో కుక్కలు చింపిన విస్తారాకుగా చేశారన్నారు. ముఖ్యమంత్రి స్థాయి లో ఉండి దివాలాకోరు మాటలతో తెలంగాణ రాష్ట్ర స్థాయిని దిగజారేలా మాట్లాడే విధానం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పైన యుద్ధం చేస్తామన్నారు అలాగే కేటీఆర్ సేన మండల అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు గా మామిడాల విజయ్, రేగుల అంతయ్య, మాజీ ఎంపీపీ పడిగెల మానసరాజు, సిరిసిల్లా మోర నిర్మల, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకారపు రవీందర్, తెలంగాణ మండల జాగృతి అద్యక్షులు కందుకూరి రామా గౌడ్, గ్రామ శాఖ అద్యక్షులు బండి జగన్, కేటీఆర్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## యువతీ వివాహానికి టేకు మంచాల వితరణ

*ఇల్లంతకుంట,ప్రభాతవా*

మండలలోని వల్లంపట్ల గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన బిజుగు లక్ష్మణ్ విజయ కూతురు శ్రద్ధతిరుపతి రావు వివాహానికి బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి శనివారం టేకు మంచాలు అందించారు. దాదాపు10వేల రూపాయల విలువ చేసే మంచాలు అందించారు. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ కారిగా ముందుంటానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా బావిస్తున్నట్లు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కర్లఅరుణ్, గజ్జలశ్రీనివాస్, కర్ల తిరుపతి, మందాల నరేందర్, జంగిటిబాబు, కుక్కలశ్రావణ్, లకపాక శ్రీకాంత్, కర్లవెంకటేష్, గుడెల్లి అజయ్, బొంగొని శ్రీనివాసు, రమేష్, పద్మ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదు

*ఇల్లంతకుంట,ప్రభాతవా*

ంచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి (45)గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టడమే కాకుండా శాంతి భద్రతల సమస్య సృష్టించారనే నేపముతో శనివారం కేసు నమోదు చేశామన్నారు. మండల కేంద్రానికి చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. స్వామి వద్ద నుండి మొబైల్ ఫోన్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి పాల్పడితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా పి.వి. రావు జయంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:పివి రావు 73వ జయంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట పివీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ను స్థాపించి మహోద్యమాన్ని నిర్మించి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీం కోర్టులో కేసు వేసి కొట్టి వేయించిన దీరుడు పివి రావు అని కొనియాడారు. పివి రావు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామాజికవేత్త అరెటి బాల్ రాజు, జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజ్వీర్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి, నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మండల అధ్యక్షులు లక్కంబాబు, నాయకులు దోసల మధు, దోసల శంకర్, నాందేడ్ అనిల్ కుమార్, తుమ్మల మల్లయ్య, నాందేడ్ మనోజ్ కుమార్, కడారి రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలి

*,వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని శాంతి నగర్ గ్రామంలో ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ లో జమ్మూ కాశ్మీర్ పాకిస్తాన్ సరిహద్దు జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన భారత ఆర్మీ జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది మరణించిన ఆర్మీ జవాన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ప్రస్తుత యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్మీ జవాన్ బానోత్ విట్టల్ నాయక్, మాలోత్ లక్పతి నాయక్, బానోత్ తిరుపతి, పిట్ల నాగరాజ్, ప్రకాష్ నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్ గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దేశ సరిహద్దులో పాకిస్తాన్ తో జరిగి కాల్పుల్లో మరణించిన ఆర్మీ జవాన్ కు ఘన నివాళులు అర్పిస్తూ జోహార్లు తెలియజేశారు




## అనారోగ్య కారణాలతో వేర్వేరు చోట్ల ఇద్దరు వలస కార్మికులు మృతి

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపరంలో సరోజ్‌కుమార్ సెంట్రింగ్ మేస్త్రీ వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సిలివేరు వెంకటేశ్వర్లు పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే అక్కడే గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న తరుణంలో శుక్రవారం రాత్రి గుడిసెలో నిద్రించాడు. శనివారం ఉదయం గుడిసె వద్దకు వెళ్లి పిలువగా పడుకునే ఉన్నాడు. దగ్గరికి వెళ్లి చూస్తే మృతి చెందిన ఉన్నాడని, అతిగా మద్యం సేవించడంతో ఆరోగ్యం చెడిపోయి మృతి చెందినట్లుగా తెలిపారు. ఈ మేరకు లోక్నాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. అదే విధంగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు సురేష్ బహదూర్(64) మండలంలోని మీనాక్షి కంపెనీలో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కంపనీ క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్న తరుణంలో శనివారం ఉదయం తెల్లవారుజామున శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న తరుణంలో గుండెపోటుకు గురై మృతి చెందినుట్ల తెలిపారు. ఈ మేరకు రవికుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

*బీబీనగర్, మే 10 ప్రభాతవార్త:*



మండలంలోని మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో సబ్ రిజిస్ట్రార్ రమాదేవి అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ పాల్వాయి వీరస్వామి శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం తమ వంతు సహాయం గా 1,11,000 రూపాయలు విరాళాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి వారిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, సిహెచ్ భాస్కర్, రాజశేఖర్ శర్మ, శంకరయ్య, నాశ బోయిన ప్రసాద్, చింతల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో రోడ్డుపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని గర్జనపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ఇటీవల నూతనంగా సీసీ రోడ్డు వేశారు. కానీ దానికి డివైడర్ లేదు కనీసం స్పీడ్ బ్రేకర్స్ కూడా ఏర్పాటు చేయలేదు. ఆ రోడ్డుకు ఇరువైపుల ఇండ్లు ఉండడం నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉండటం మూలంగా వచ్చి పోయే వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. పరిమితి కి మించి వాహనాలు వేగంగా వెళ్ళడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అనునిత్యం చిన్నపిల్లలు రోడ్డుపైకి అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ముందు జాగ్రత్తగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అలాగే ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకోని సంబంధిత కాంట్రాక్టర్ తో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించాలని గ్రామస్తులు, కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి దావ పోచయ్య, బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల భూమయ్య, గజ్జెల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి చక్ర అవార్డ్స్ అందుకున్న వరంగల్ 2 డిపో కార్మికులు

*10, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*

:టి జి ఎస్ ఆర్ టి సి తొర్రూరు డిపోలో శనివారం వరంగల్ రీజినల్ వ్యాప్తంగా ఈ చివరి ఆర్థిక త్రైమాస్నిక అనగా జనవరి 2025 నుండి మార్చి 2025 ప్రగతి చక్ర పురస్కారాలు రీజినల్ మేనేజర్ డి. విజయభాను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ 2 డిపో నుండి డి. సుధాకర్ మెకానిక్, ఎం. ఆర్. చంటయ్య ఎలక్ట్రీషియన్, సి. మధుసూదన్ హెల్పర్ లకు రీజనల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ ల చేతుల మీదుగా బెస్ట్ పెర్ఫార్మెన్స్



అవార్డు తీసుకున్నారు. వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియ చేస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ అమల డి.ఐ. స్వామి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగు పడి దూకిటి ఎద్దు దుర్మరణం

రాయపర్తి ప్రభాతవార్త మే 10 రాయపర్తి మండల కేంద్రంలోని మహబూబ్నగర్ గ్రామపంచాయతీ లో గల ఎలకపల్లి యాకయ్య రైతుకు చెందినటువంటి దుక్కిటి ఎద్దు. సాయంకాలం వచ్చిన అకాల వర్షం తో పాటు పిడుగుపాటు కి గురై రైతు పొలంలోనే మృతి చెందింది. దీనితో ఎలుక పెల్లి యాకయ్య కుటుంబం కన్నీరు మున్నీరు చెందుతూ రోదిస్తున్నారు. ప్రకృతి విపత్తుకు గురై మృతి చెందిన ఎద్దుకు, ప్రభుత్వం ఆ రైతుకు ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించేలా కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పిడుగు పడి దూకిటి ఎద్దు దుర్మరణం

*రాయపర్తి ప్రభాతవార్త మే 10*



రాయపర్తి మండల కేంద్రంలోని మహబూబ్నగర్ గ్రామపంచాయతీ లో గల ఎలకపల్లి యాకయ్య రైతుకు చెందినటువంటి దుక్కిటి ఎద్దు. సాయంకాలం వచ్చిన అకాల వర్షం తో పాటు పిడుగుపాటు కి గురై రైతు పొలంలోనే మృతి చెందింది. దీనితో ఎలుక పెల్లి యాకయ్య కుటుంబం కన్నీరు మున్నీరు చెందుతూ రోదిస్తున్నారు. ప్రకృతి విపత్తుకు గురై మృతి చెందిన ఎద్దుకు, ప్రభుత్వం ఆ రైతుకు ఎంతో కొంత నష్టపరిహారం చెల్లించేలా కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్

*మే 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*





తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సుదీర్ఘకాల ఉద్యమం చేసే క్రమంలో అనేకమంది అనేక త్యాగాలు చేశారని వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని మేనిఫెస్టో కమిటీ సభ్యుడు రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ స్పష్టం చేశారు. హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన దక్షి ణ తెలంగాణ ఉద్యమకారుల సదస్సు కు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారులని గుర్తించడంలో ఉద్యమకారుల ఆశలు ఆకాంక్షల్ని నెరవేర్చడంలో గత ప్రభుత్వాలు విఫలం చెందాయని చైర్మెన్ రియాజ్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుల మీద కేసులు ఎత్తివేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందని రియాజ్ స్పష్టం చేశారు. తెలంగాణ కోసం ఎవరైతే ప్రాణ త్యాగాలు చేసారో వారికి రెగ్యులర్ పెన్షన్ ఇవ్వాలని దాదాపుగా సంవత్సర కాలం నుంచి అనేక అంశాల మీద ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తే క్రమంలో భాగంగానే తెలంగాణ ఉద్యమకాల ఆశలు ఆకాంక్షలు గౌరవిస్తామని చైర్మెన్ రియాజ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం పూర్తిగా నెరవేరుస్తామని ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారుల ఆశల్ని ఆకాంక్షల్ని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం ఉద్యమకారులకు చేస్తామని రాష్ట్ర గ్రంధాలయ చైర్మెన్ రియాజ్ స్పష్టం చేశారు .

## సోషల్ మీడియా కన్వీనర్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*.శాయంపేట, మే 10, (ప్రభాతవార్త)*



శాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా దాసి శ్రావణ్ కుమార్ ఇటీవల ఎన్నికయ్యారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండల పర్యటనలో భాగంగా శ్రవణ్ కుమార్ ను శాలువతో సత్కరించి అభినందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్టీలో ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి నందం, మండల యూత్ అధ్యక్షులు మారెపల్లి మోహన్, శాయంపేట గ్రామశాఖ అధ్యక్షులు గాదె రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, సీనియర్ నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి,కరుణ్ బాబు,సొల్ల కిష్టయ్య, గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### శాసనమండలి మండలి డిప్యూటీ చైర్మన్ డా బండా ప్రకాష్

*.శాయంపేట, మే 10, (ప్రభాతవార్త)*

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని శాసనమండలి మండలి డిప్యూటీ చైర్మన్ డా,, బండా ప్రకాష్ అన్నారు.శనివారం మండలంలోని కొప్పుల గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషకరమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పల్లెబోయిన అశోక్, బుస మల్లేశం, బండి సారంగపాణి, దేవుడు సాంబయ్య, బీఆర్ఎస్



మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దాసి శ్రావణ్ కుమార్, ధైనంపల్లి సుమన్, మారపల్లి నంద, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం లో ప్రవేశానికి కౌన్సిలింగ్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 202526 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రదమ సంవత్సరంలో ప్రవేశము కొరకు 202425 విద్యా సంవత్సరము పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు ఈనెల 15న ,బాలికలకు ఈనెల 16న ఉదయం 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలుర), మిర్యాలగూడ (అవంతిపురం) లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. కౌబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిజిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్

*సూర్యాపేట టౌన్, మే 10 ప్రభాతవార్త:*

గౌడ ప్రొఫెషనల్ ఆఫీషియల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు గా, నాతి సవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చీకూరి కృష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్, నామాల గురుమూర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యరగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, భూపతి నారాయణ గౌడ్, దోరెపల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మారగాని వెంకన్న గౌడ్, మారగాని శంకర్ గౌడ్, మల్లం రమేష్ గౌడ్, లను గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ ఎస్ స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. ఈసీ సభ్యులు గా బూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజుల గౌడ్, గుణగంటి సురేందర్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యమ గాని సూర్యం గౌడ్,లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గోపా బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు



# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మే 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజ నలు, కీర్తనలు, అత్యంత



వైభవంగా జరిగాయి. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృ ష్ణమాచ చక్రవర్తుల వెంకట వాసుదేవా చార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమా రాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లిఫ్టు ఇరిగేషన్ పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ త్రిపాఠి

మిర్యాలగూడ, మే 10 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన ఎత్తిపోతల పథకాల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో శనివారం పర్యటించి సమస్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో నిర్మిస్తున్నదున్నపోతులగండి, పొత్తలపాలెం, వీర్లపాలెంలలో నిర్మించే లిఫ్టులకు భూ సేకరణ పనులతో పాటు తదుపరి ప్రక్రియనువేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నెల్లికల్ లిఫ్టుకు పేపర్ నోటిఫికేషన్ జారీ చేసినందున్న చెల్లింపులపై దృష్టిసారించాలని కోరారు. విద్యుత్‌చార్జిలపై సమీక్షించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.




ఈ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, ఇరిగేషన్ ఎస్.ఈ మల్లిఖార్జున్, ఈఈకరుణాకర్, డిఈ కేశవ్, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికైన సర్వేయర్లకు ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ .ప్రభాతవార్త. మే 10



భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా అర్హులైన సర్వేయర్ల కు శిక్షణ ఇచ్చేం దుకు గాను దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలి పారు. అర్హులైన అభ్యర్థులు సర్వేయర్ల శిక్షణ కోసం ఈ నెల 17 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు . ఎంపికైన సర్వేయర్లకు ఈనెల 26 నుండి జూలై 26 వరకు (50 పని దినాలు) శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రెవెన్యూ పరిపాలన కు తోడుగా, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5,000 మంది సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చి సర్వేయర్లను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం 2025) ద్వారా భూమి సంబంధిత సేవలను ప్రజలకు కల్పించి వారి భూ సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో లైసెన్స్డ్ సర్వేయర్లను నియమించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అందువల్ల జిల్లాలోని సర్వేయర్లు ఈ అవ కాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ,ఈనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

దేవరకొండ, మే 10, ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా పట్టణంలోని తుల్జమ్మ కుంట వద్ద ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి దేవరకొండ మండల అధ్యక్షుడు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ మాట్లాడుతూ కాశ్మీర్ లో పహల్గామ్ ఘటన తర్వాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తియుక్తులకు నిదర్శనం అన్నారు. భారత సైనిక దళాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలన్నారు. ఇండియా పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి, భారత భూభాగానికి దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని, ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు. ప్రధాని నేతృత్వంలో దేశ ప్రజలందరూ కలిసి పాకిస్తాన్ కు దీటైన సమాధానం ఇవ్వడంతో పాటు, ప్రధాని మోడీకి దేశ ప్రజలంతా అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. గుండాల అంజయ్య, అంజి నాయక్, చండీశ్వర్, రెడ్డి శంకర్, తిరుపతి, అంజి, రవీందర్, రవి, జై రామ్, శంకర్, శ్యామ్, లక్ష్మణ్, గణేష్, వినోద్, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ ను టర్మినేట్ చేయాలి

### జిల్లాలో కొనసాగుతున్న మెడికల్ మాఫియాను నిర్మూలించాలి

సూర్యాపేట టౌన్, మే 10, ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లాలో కొనసాగుతున్న మెడికల్ మాఫియాని వెంటనే నిర్మూలించి, డిఎంహెచ్ఓ ను టర్మినేట్ చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మెడికల్ మాఫియా కు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మెడికల్ మాఫియా రోజురోజుకు పెచ్చరిల్లి పోతుందని, దీనివలన సామాన్య ప్రజానీకం విపరీతమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు డాక్టర్లు ఎవరో నకిలీ డాక్టర్లు ఎవరో తెలియక ప్రజలు గందరగోళంలో పడుతున్నారని అన్నారు. డీఎంహెచ్వో గా డాక్టర్ కోటాచలం బాధ్యతలు స్వీకరించిన నాటినుండి మెడికల్ మాఫియాకు అడ్డు లేకుండా పోయిందని అన్నారు. డీఎంహెచ్వో కోటాచలం అవినీతికి పాల్పడుతూ, అనర్హులకు హాస్పిటల్స్ పెట్టుకోవడానికి పర్మిషన్లు ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాల్సింది పోయి, అవినీతి అధికారులతో కుమ్మక్కై, ప్రభుత్వ హాస్పిటల్స్ ను నిర్వీర్యం చేస్తూ, మెడికల్ మాఫియాకు సహకరిస్తున్నారని అన్నారు. అర్హత లేని డాక్టర్ల వద్ద తాయిలాలు పుచ్చుకొని హాస్పిటల్స్ పెట్టుకొనుటకు పర్మిషన్లు ఇస్తున్నారని, తద్వారా అర్హత లేని డాక్టర్లు హాస్పిటల్స్ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా ప్రజల జీవితాలతోటి చెలగాటమాడుతున్న డిఎంహెచ్వో ని వెంటనే టర్మినేట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. నకిలీ డాక్టర్లపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడానికి కారణాలు ఏంటో తెలియజేయాలి అని డిమాండ్ చేశారు. డిఎంహెచ్వో ని టర్మినేట్ చేసి మెడికల్ మాఫియాను అరికట్టేంతవరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, ఐతరాజు పద్మ, మోహన్ అనసూర్య, బాజీ, పోలేపాక పద్మ, పోలేపాక ఉప్పలయ్య, టియుసిఐ నాయకులు వాజిద్, ప్రసాద్, రహిమతి,గుండగాని రేణుక తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ వీర యోధులకు, వీర వనితలకు మద్దతు ప్రకటిద్దాం

### రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు

సూర్యాపేట టౌన్, మే 10, ప్రభాతవార్త

_:మన దేశ చరిత్రలో ప్రస్తుతం భారత్ పాక్ మధ్య జరుగుతున్న తీవ్రమైన సంఘర్షణలో ఒక క్లిష్టమైన సమయం సమీపిస్తున్న ఈ ముహూర్తంలో, ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా మన సైన్యం మరియు పౌరుల యొక్క సంకల్పం గొప్పగా ఉందని అదే మనకు శ్రీరామరక్ష అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు. భారత్‌పాకిస్థాన్ సంఘర్షణలో మన దేశానికి మనకు దుర్భేద్యమైన రక్షణ కవచంగా ఉంటూ, మనల్ని సురక్షి తంగా ఉంచడం కోసం వీరోచితంగా పోరాడుతున్న మన సైన్యానికి, త్రివిధ సైనిక దళాల్లోని మన వీర యోధులు, యోధురాళ్లకు మన రాష్ట్ర ప్రజలందరం ఏకమై, కుల మత ప్రాంతాలకతీతంగా భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టే మన సైనికుల సాహసానికి మనందరం సలామ్ కొట్టాల్సిందే అని చకిలం రాజేశ్వర రావు అన్నారు.3 జిల్లాల్లోని మనమందరం ఐక్యంగా నిలిచి బలంగా ఉండటం అత్యంత ముఖ్యం అని అంటూ, మన దేశం కోసం అపారమైన త్యాగాలు చేస్తున్న మన వీరుల కుటుంబాలకు మన సహభాగిత్వాన్ని చూపించి, వారి కుటుంబాలకు అండగా ఉండడం మన ప్రథమ కర్తవ్యంగా ఉండాలని ఆయన కోరారు. . తెలంగాణా ప్రతి పౌరుడు ఐక్యంగా నిలిచి, మన సైనిక దళాలకు మద్దతు ఇవ్వాలని మరియు దేశ ఐక్యత, సమగ్రత పట్ల మన నీతి, నిబద్ధతను పునరుద్ఘాటించాలని కోరుతూ, సాహసంతో, దృఢ నమ్మకంతో, మరియు ఎన్నో ప్రతికూలతలలోను జయించే మన దేశ సామర్థ్యంపై అచంచల విశ్వాసంతో మన మద్దతును ప్రకటిద్దాం అని చకిలం రాజేశ్వర రావు అన్నారు..